

# విజయభాను




విశాఖపట్నం, గురువారం 04-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 21 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# ఇక శెలవు

## విద్యాదాత, విద్యావేత్త, పారిశ్రామికవేత్త, సంఘ సంస్కర్త, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ. గీతం యూనివర్శిటీ అధినేత ఎంవివిఎస్ మూర్తి దుర్మరణం



అమెరికా, అలాస్కా: మాజీ ఎంపీ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడు, గీతం యూనివర్శిటీ అధినేత డాక్టర్. ఎం.వి.వి.ఎస్ మూర్తి అమెరికాలోని అలాస్కా రాష్ట్రంలో ఫెయిర్ బ్యాంక్స్ నగరం సమీపంలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనతో పాటు అదే కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు కూడా దుర్మరణం పాలయ్యారు. గీతం యూనివర్శిటీ పూర్వ విద్యార్థుల గెట్ టుగెదర్‌లో పాల్గొనేందుకు కొద్ది వారాలుగా అమెరికాలోనే ఉంటున్నారు. అక్టోబర్ 6న జరగనున్న ఈ కార్యక్రమంలో పాల్గొని ఏపీకి తిరిగి రావాలనుకున్న ఆయన.. ఊహించని రీతిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

అమెరికాలోని తన మిత్రులతో కలిసి అలాస్కాలోని జంతు ప్రదర్శన శాలను సందర్శించేందుకు సోమవారం ఆయన కారులో బయలుదేరారు. అయితే అదే రోడ్డులో ఎదురుగా వస్తున్న ఓ ట్రక్‌ను కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరు చికిత్స తీసుకుంటూ మరణించారు. అలాస్కాలోని ఆసుపత్రికి వీరిని తరలించారు. ప్రమాదంలో మరణించిన వారిలో ఎం.వి.వి.ఎస్ మూర్తితో పాటు.. వెలువోలు బసవ పున్నయ్య, తరువాయి 7లో..


దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్న సీఎం


రోడ్డు ప్రమాదం జరిగిన దృశ్యం

- అమెరికా, అలాస్కాలో మూర్తి ప్రయాణిస్తున్న కారును ఢీకొన్న ట్రక్కు
- అదే కారులో ప్రయాణిస్తున్న బసవ పున్నయ్య శివప్రసాద్, వి.బి.ఆర్. చౌదరి అకాలమరణం
- స్టేట్ మెడికల్ ఎగ్జామినేషన్ సెంటర్‌లో నలుగురి మృతదేహాలకు భద్రత
- సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న తానా సభ్యులు
- టీడీపీకి మూర్తి పెద్ద దిక్కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- తెలుగుదేశం పార్టీకే కాక విశాఖకూ తీరని లోటు
- పలువురు ప్రముఖుల తీవ్ర దిగ్భ్రాంతి ఘన నివాళి

# అబద్ధాలతో కేసులు వేస్తున్నారు

## నిజామాబాద్ సభలో ప్రతిపక్షాలపై కేసీఆర్ ఫైర్



నిజామాబాద్ : గులాబీ బాస్ కేసీఆర్ తన ప్రసంగంలోని వాడీవేడిని చాన్నాళ్ల తర్వాత చూపించారు. నిజామాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన కేసీఆర్ ప్రతిపక్షాలపై పంచ్ డైలాగులతో చెలరేగిపోయారు. ప్రతి పథకం.. ప్రతి ప్రాజెక్టు విషయంలో ప్రతిపక్షాలు అడ్డుతగిలి కేసీఆర్ గద్దె దిగు అని డిమాండ్ చేస్తూ వచ్చాయని తిక్కరేగి తాను అసెంబ్లీ రద్దు చేస్తే ఇప్పుడు కిందపడి గిలగిలా కొట్టుకుంటున్నాయని అన్నారు. ఈ చిల్లర ఒర్రుడెందుకు ఎన్నికలకు రండి అంటే గోడలు గీకుతున్నారని ఫైరయ్యారు. ఆనాడు ఉద్యమం మొదలుపెట్టినప్పుడు అందరూ నన్ను చూసి.. వీడు బక్కోడు.. వీడెం చేస్తడన్నరు.. ఎవడో బొండిగె పట్టి ఇరిషేస్తరన్నరు.. కానీ ఏమైంది.. అన్నోడే పోయిండు అన్నారు. కాంగ్రెస్ నేతలు మనసులో ఏమనుకున్నారో తన మాటల్లో వివరించారు కేసీఆర్. ఏమిరా వీడు కేసీఆర్ కరెంట్ ఎట్ల తెచ్చె. వీడు మొండోడాయె తెచ్చిండు. భగీరథ నీళ్లస్తయ. గ్యారంటీ వస్తయ్. కాళేశ్వరం నీళ్లస్తయ. గ్యారంటీ వస్తయ్. మరి మనకు ఓట్లు పడాలంటే ఏం చెయ్యాలె. అడ్డం గొట్టాలె. కేసులు ఎయ్యాలె. అని ఉరికెటోని కాళ్లల్ల కట్టె పెట్టినట్టు పచ్చి అబద్దాలతో కేసులు వేస్తున్రు. కాంగ్రెస్ బతుకే కేసు. ఊ అంటే కేసు.. ఉ పోస్తే తరువాయి 2లో..

# ఇక పిన్‌కోడ్ తప్పనిసరి !




దిల్లీ: ఈ-వే బిల్లులు జారీచేసే నిబంధనలను ప్రభుత్వం కఠినతరం చేస్తోంది. ఇకపై వ్యాపారులు, రవాణాదారులు సరకు లోడింగ్, అన్‌లోడింగ్ చేసే ప్రాంతాల పిన్‌కోడ్ సంఖ్యలు కచ్చితంగా ఇవ్వాలని జీఎస్‌టీ నెట్‌వర్క్ తేల్చిచెప్పింది. పిన్‌కోడ్ సంఖ్యలు సరకు రవాణా దూరం కొలిచేందుకు, ఎలక్ట్రానిక్ ఈ-వే బిల్లుల కాలపరిమితి నిర్దేశించేందుకు సహాయకారిగా ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర పరిధిలో, అంతర్ రాష్ట్ర పరిధిలో రూ.50,000 కన్నా విలువైన వస్తు రవాణా వ్యాపారాన్ని ఇది సులభతరం చేస్తుందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ-వే బిల్లు కావాలంటే వ్యాపారులు, సరకు రవాణా చేసేవారు దూరం, లోడింగ్, అన్‌లోడింగ్ చేసే ప్రాంతాల వివరాలు చెప్తే సరిపోయేది. 100 కిలోమీటర్ల కన్నా తక్కువ దూరానికి సంబంధించిన ఈ-వే బిల్లు కాలపరిమితి ఒక రోజు ఉంటుంది. 100 కిలోమీటర్లు పెరిగేకొద్దీ ఒక్కోరోజు గడువు పెరుగుతూ ఉంటుంది. పిన్‌కోడ్ వల్ల ఈ-వే బిల్లులు తీసుకోవడం వినియోగదారులకు తరువాయి 2లో..

### విశాఖలోనే రెండో వన్డే

## స్పష్టం చేసిన బీసీసీఐ

దిల్లీ: భారత్, వెస్టిండీస్ మధ్య జరిగే రెండో వన్డేకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనుంది. బీసీసీఐ బుధవారం ఈ విషయం స్పష్టం చేసింది. ఇండోర్‌లో అక్టోబర్ 24న ఈ మ్యాచ్ జరగాల్సి ఉంది. కాంప్లిమెంటరీ తరువాయి 2లో..

# శబరిమల తీర్పుపై రివ్యూ పిటీషన్ వేయం

### మహిళా భక్తులకు పూర్తి భద్రత .. కేరళ సీఎం పినరయి విజయన్



తిరువనంతపురం: శబరిమల ఆలయంలోకి మహిళలకు ప్రవేశం కల్పిస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయబోమని కేరళ ప్రభుత్వం స్పష్టం చేసింది. శబరిమల ఆలయానికి వెళ్లే మహిళా భక్తులకు పూర్తి భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ... శబరిమల తీర్పుపై కేరళ ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేయడం లేదు. శబరిమల ఆలయాన్ని సందర్శించే మహిళా భక్తులకు పూర్తి భద్రత కల్పిస్తాం. ఆలయ పరిసరాల్లో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేసేందుకు కేరళ సహా పొరుగు రాష్ట్రాల నుంచి మహిళా పోలీసులను రప్పిస్తాం. శబరిమలను సందర్శించాలని కోరుకునే మహిళలను ఎవరూ అడ్డుకోలేరు... అని స్పష్టం చేశారు. 10 నుంచి 50 ఏళ్ల లోపు మహిళలు శబరిమలలోకి ప్రవేశించకుండా ప్రస్తుతం కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ గతనెల 28న సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. మహిళా హక్కుల సంఘాలు ఈ తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తుండగా... పలు వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు సైతం మహిళా ప్రవేశంపై వ్యతిరేకత వ్యక్తం చేసింది. సుప్రీం తీర్పుపై ట్రావెన్‌కోర్ దేవస్థానం తరువాయి 2లో..

# మీ అభిమానమే బలం

### అందరి సమస్యలు తప్పక తీరుస్తా .. టీడీపీ అరాచకాలకు అడ్డు అదుపూ లేకుండా పోతోంది

### తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పూర్తి కాలేదు .. ఇసుకాసురులపై కన్నేసి ఉంచుతా

### 277వ రోజు ప్రారంభమైన ప్రజాసంకల్ప యాత్ర



విజయనగరం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రజాసంకల్పయాత్ర విజయనగరం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. బుధవారం ఉదయం నెల్లిమర్ల నియోజకవర్గంలోని నెల్లిమర్ల మండలం కొండవెలగాడ నుంచి 277వ రోజు పాదయాత్ర ప్రారంభించారు.

వైఎస్ జగన్ రాకతో పాదయాత్ర సాగుతున్న మార్గంలో పండుగ వాతావరణం నెలకొంది. దారి పొడవునా సమస్యలు తెలుసుకుంటూ వైఎస్ జగన్ ముందుకు సాగుతున్నారు. అక్కడి నుంచి జరజాపుపేట, లక్ష్మీదేవిపేట మీదుగా పాదయాత్ర సాగుతోంది. అనంతరం భోజన విరామం తీసుకుని మళ్లీ నెల్లిమర్ల మొయిదా జంక్షన్ వరకు పాదయాత్ర కొనసాగిస్తారు. అక్కడ జరిగే భారీ బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రసంగిస్తారు. తరువాయి 2లో..



# జనసేన పార్టీ ప్రజా పోరాట యాత్రకు సంఘీభావ పాదయాత్ర



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం ప్రజా పోరాట యాత్రకు సంఘీభావ పాదయాత్ర. భీమిలి నియోజకవర్గం అన్నవరం లో జనసేన నాయకులు ఆలివర్ రాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ లో పార్టీ బలోపేతం చేయడానికి ప్రతీ గ్రామములో ఈ పాదయాత్ర మూడు నెలలు పాటు ఉదయం ఎనిమిది నుండి సాయత్రం నాలుగు వరకు సాగు తాదని జనసేన నాయుకులు ప్రతి ఇంటి తలుపు తట్టి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారం కోసం పోరాడుతాము అని హామీ ఇచ్చారు.

అన్నవరం గ్రామ పంచాయతీ వద్ద సభలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు. స్థానిక నాయకుల అసమర్థతను ఎండగట్టారు.జెనసేన పార్టీ సిద్ధాంతములు మరియు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టో ని ప్రజలకు వివరించి వారిలో జనసేన పట్ల ఆదరణ పెరిగే విధంగా ప్రతిఒక్కరితో మాట్లాడాతూ ఈ పాద యాత్ర కార్యక్రమం జరుగుతాదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో జనేసేన పార్టీ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్ వితరణ



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం మారికవలస లో ఏర్పాటు చేసిన బోరు బావికి పోతిన వెంకటేష్ ట్రస్ట్ బోర్డు ద్వారా ట్రస్ట్ చైర్మన్ పోతిన నానాజీ మోటారును అందజేసారు. ఈ కార్య క్రమం లో ట్రస్ట్ బోర్డు సిబ్బంది గుంటుబోయిన సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి బిల్లులు చెల్లింపులు చేయండి



మాట్లాడుతున్న సన్యాసిరావు

కొయ్యూరు : మండలంలో బూదరాళ్ల పంచాయతీ బాల రేవుల, పిడుగురాయి, మాక్ రాయితోట గ్రామాల్లో మరుగు దొడ్లు నిర్మించి నెలలు గడు స్తున్నా వాటి చెల్లింపులు నోచుకోక నానా అవస్థలు పడుతున్నామని బాలరేవుల గ్రామానికి చెందిన మాదల సన్యాసిరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ మారుమూల గ్రామ మైన బాలరేవులలో నవనిర్మాణ దీక్షకి విచ్చేసినప్పుడు ప్రతీ ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని అన్నారన్నారు. అలాగే ప్రతీ గ్రామంలో కొంత మంది ఆవులను, మేకలను అమ్ముకొని సొంతంగా నిర్మించుకున్న వాటికి ఇప్పటి వరకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా మరుదుదొడ్డి బిల్లులు ఇవ్వాలని కోరారు.

## చంద్రన్న పెళ్లి కానుక దరఖాస్తుల స్వీకరణ

రోలుగుంట : మండలంలో అర్హులైన వారు చంద్రన్న పెళ్లి కానుక పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వెలుగు ఏపిఎం లక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ 20 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు వివాహాలు చేసుకున్న వారు పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. మరెన్ని వివరాలకు వెలుగు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## లైన్స్ క్లబ్ ద్వారా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

అనంతగిరి : మండలంలోని కోండిబా పంచాయితీ మువ్వం వలస నడిమి వలస ప్రాథమిక పాఠశాలలో విశాఖ లైన్స్ క్లబ్ వారి సహకారం తో మంగళవారం లైన్స్ క్లబ్ వితర కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు బాగ్ లు పెన్న లు పెన్సిల్స్ లు నోట్ బుక్స్ మరియు వాటర్ ఫిల్టర్ ఎనిమిది వేల ఐదు వందల విలువగల సామాగ్రిని బహుకరించారు. ఈ కార్యక్రమం లో లైన్స్ శ్రీ మంత్రి జగన్నాధ రావు మాట్లాడుతూ మువమువలస విద్యార్థి విద్యార్థులకు శ్రీ మతి వై లక్ష్మీ క్రాంతి నాయుడు చౌదరి గార్ల సహాయర్థము తో విద్యార్థులకు విద్యోపాకరణాలు అందజేయడం జరిగిందని మంత్రి జగన్నాధరావు మేన కోడల్లా విజయచంద్ర మౌలిక దంపతులు మధ్మజ సుధీర్ దంపతులు నదిమివలస మువమువలస ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులు ఎనబై మంది విద్యార్థి విద్యార్థులకు 10000/- విలువచేసే సామాగ్రిని బహుకరించారని వారు చెప్పారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరాజి మల్లేశ్వరరావు , కె రఘు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## 289 మంది యువనేస్తంకు ఎంపిక

నాతవరం : ముఖ్యమంత్రి యువనేస్తంకు నాతవరం మండలం నుండి 289 మంది ఎంపికైనట్లు నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## నేటి నుంచి క్రీడా పోటీలు

రోలుగుంట : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలం లోని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు రోలుగుంటశాఖ గ్రంథాలయాధికారి ఆర్.వరహామణి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 4న మండల స్థాయి, 25న జిల్లా స్థాయి, 28న జోనల్ స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా వినియోగించాలి



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు : ప్రభుత్వ పథకాలను సమర్ధ వంతంగా వినియోగించుకోవడం ద్వారా గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందని ఎంపిడిఒ రహమాన్ అన్నారు. మండలంలోని అతి మారుమూల ఉన్న యు.చీడిపాలెం, మఠం భీమవరం పంచాయతీల్లో బుధవారం గ్రామసభ నిర్వహించారు.

మాజీ సర్పంచ్ పల్లాల అబ్బయి రెడ్డి అధ్యక్షత వహించారు. పంచాయతీల అభివృద్ధికై సంబం ధించి మాజీ సర్పంచ్‌లు పలు విషయాలను ఎంపిడిఒ దృష్టికి తీసుకొనివచ్చారు. పంచా యతీల అభివృద్ధికి సంబంధించి మాజీ సర్పంచ్‌లు పలు విషయాలను ఎంపిడిఒ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గ్రామస్థులకు ఉద్దేశించి మీకు ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొని వస్తే ఉన్నతాధికారులకు తెలియజేసి సత్వరమే అమలు చేసేలా కృషి చేస్తామన్నారు.

ఈ ఎంఇఒ బోడంనాయుడు, కార్యక్రమంలో సత్య నారా యణ, పల్లాల బాలిరెడ్డి, మాధవి, రెండు పంచా యతీలకు చెందిన గ్రామస్థులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌లో మృతి చెందిన దేవి ప్రసాద్ మృతదేహం లభ్యం

గొలుగొండ : తాండవ రిజర్వాయర్‌లో మృతి చెందిన దేవి ప్రసాద్ మృతదేహం మంగళవారం బుధవారం లభ్యమైంది మంగళవారం మధ్యా హ్నం నుండి సుమారు ఐదు గంటలపాటు జాలర్లు అంతా రిజర్వాయర్‌లో వెతకడం జరిగింది. చీకటి పడడంతో జాలర్లు వెతకడం నిలిపి వేశారు. తిరిగి బుధవారం ఉదయం నుంచి గాదంపాలెం, రామనగరం, డి.కొత్తూరు గ్రామాలకి చెందిన పలువురు జాలర్ల వెతకడంతో సుమారు 9:30 ప్రాంతంలో దేవిప్రసాద్ మృత దేహం లభ్యమైంది. అనంతరం దేవి ప్రసాద్ తల్లిదండ్రులు, బంధువులు అతని మృతదేహాన్ని స్వగ్రామమైన వెన్నెలపాలెం తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

## కిడ్నీ బాధితునికి రూ.30,000లు అందజేత



భీముని పట్టణము : భీమిలి మండలం దాకమరి రఘు స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న కార్తీక్ కు డెంగీ జ్వరం రావడం వల్ల తన యొక్క రెండు కిడ్నీలను కోల్పోవడం జరిగింది తనకోసం తన తల్లి కిడ్నీ ఇవ్వడానికి ముందు కు వచ్చింది కానీ ఆపరేషన్ నిమిత్తం 10 లక్షలు ఖర్చవుతుందని డాక్టర్స్ చెప్పారు కార్తీక్ ఫ్యామిలీ పేద కుటుంబం అని తెలుసుకొని వై.యస్. ఆర్.సి. పి విద్యార్థి విభాగం భీమిలి అధ్యక్షులు కొయ్య. రామకృష్ణ ఆద్వర్యంలో రెండు రోజులు తగరపు వవసలో విద్యాసంస్థలు బాసర ,నాయుడు, శ్రీకృష్ణ కాలేజీ పిల్లలు నుండి 30,000/- నగదును కలెక్షన్ చేసి భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త అక్రమని. విజయ నిర్మల హస్పటల్ లో కార్తీక్ తల్లి దండ్రులకు బంగారి.రమణ బంగారి.కుమారి. లకు అందజేశారు

ఈ కార్యక్రమం లో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, విద్యార్థి విభాగం నాయకులు కొయ్య. చందు ,వై.రావి,బి.పృథ్వి రాజ్, ఎల్. రాముడు పాల్గొన్నారు.

## కేజిబివి విద్యార్ధిని శ్రావణికి అభినందనలు



విద్యార్థినిని అభినందిస్తున్న ఏఒ తదితరులు

నర్సీపట్నం : మండలంలోని వేములపూడి కేజిబివి పదో తరగతి విద్యార్థిని జి.శ్రావణి జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా పదివేల నగదు, ప్రశంసాపత్రాన్ని అందుకున్న నేపథ్యంలో కేజిబివి ప్రత్యేకాధికారి కె.భవానీ ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

### మీ అభిమానమే బలం

రాజశేఖరరెడ్డి హయాంలోనే సగం పనులు పూర్తయ్యాయి. నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు పాదయాత్రలో వైఎస్ జగన్‌ను కలుసుకున్నారు. అధికార పార్టీ నేతల అరాచకాలకు అడ్డుఅదుపూ లేకుండా పోతోందనీ అన్నారు. చంపావతి నదీతీరంలో ఇసుక అక్రమ రవాణా మొదలుకొని, నీరు చెట్టు పేరుతో చేస్తున్న దోపిడీ వరకు టీడీపీ నేతల ఆగడాలు సాగుతున్నాయని వైఎస్ జగన్ దృష్టికి తెచ్చారు. నెల్లిమర్ల నగర పంచాయితీ వ్యవహారాలపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అప్పలనాయుడు చెప్పారు. వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పనులు సగానికి పైగా పూర్తయ్యాయనీ, మిగతా పనులు నేటికీ పూర్తికాలేదని వైఎస్ జగన్ టీడీపీ పాలనపై విమర్శలు గుప్పించారు.

ప్రజల హర్షం..

నెల్లిమర్ల నగర పంచాయతీ నుంచి తమ గ్రామాన్ని వేరు చేయాలని జర్జాపుపేట గ్రామస్తులు వైఎస్ జగన్‌ను కోరారు. తమ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా మారుస్తామని ఎన్నికల్లో హామినిచ్చిన టీడీపీ నాయకులు మోసం చేశారని ఆరోపించారు. 5 ఏళ్లుగా ప్రజాప్రతినిధులు లేక గ్రామంలో అభివృద్ధి ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

జీవో 343 రద్దుకు వినతి

వైఎస్ జగన్‌ను కలిసిన మైదాన మత్స్యకారులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. జీవో 343 రద్దు చేయాలని కోరారు. చెరువుల్లో మత్స్య సంపద నష్టపోతే పరిహారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేపల చెరువులను పంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి తప్పించి మత్స్యశాఖకు అప్పగించాలని వినతిపత్రం అందజేశారు.

## శబరిమల తీర్పుపై రివ్యూ పిటీషన్ వేయం

బోర్డు అధ్యక్షుడు పద్మాకుమార్ మాట్లాడుతూ.. నిజమైన మహిళా అయ్యప్ప భక్తులు శబరిమలను దర్శించుకోరు. కేవలం మహిళా సంఘాల కార్యకర్తలే ఇక్కడికి వస్తారు.. అని పేర్కొన్నారు. కాగా సుప్రీంకోర్టు తీర్పుపై నిరసన తెలుపుతూ మహిళలు సహా వందలాది మంది అయ్యప్ప భక్తులు మంగళవారం కేరళ జాతీయ రహదారులను స్తంభింపజేశారు.

## అబద్దాలతో కేసులు వేస్తున్నారు

కేసు అని సీరియస్ అయ్యారు.టీడీపీతో కాంగ్రెస్ పొత్తుకు రెడీ కావడంపై కేసీఆర్ తీవ్రంగా స్పందించారు. ఎవడైతే తెలంగాణను నాశనం చేసిండో.. ఎవడైతే గుండు కొట్టిండో ఎన్ కౌంటర్లల్ల వందల మంది తెలంగాణ బిడ్డలను బలిపెట్టుకున్నడో తెలంగాణ ద్రోహి.. చెడిపోయి. చంద్రబాబుతో పొత్తా? థూ మీ బతుకులు చెడ మీ బతుకుల్లల్ల. అడుక్కుంటే మేం ఇస్తామయ్యా నాలుగు సీట్లు. కరెంట్ ఇవ్వకుండా రాక్షసానందం పొందిన రాక్షసుడు చంద్రబాబు. మళ్లా ఆంధ్రోళ్లకు అప్పగిస్తరా అధికారం?.. అని తిట్టిపోశారు.

చంద్రబాబు ఐదు వందల కోట్లు ఇస్తడట మూడు హెలికాప్టర్లు బుక్ చేసి కాంగ్రెసోళ్లకు ఇస్తడట వీళ్లు గెలిచి.. అధికారం అమరావతికి ఇస్తరట.. ఇదేనా మనకు కావాల్సిన తెలంగాణ. ఆలోచన చేయాలె. మోసపోతే గోసపడ్తం అని అన్నారు కేసీఆర్.అధికారమిస్తే ఇంటి కిరాయిలు కడతామన్న బీజేపీ నేత లక్ష్మణ్ కు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు కేసీఆర్. నల్లధనం తెస్తాం మనిషికి పదిహేను లక్షలు అకౌంట్ల వేస్తాం అని అనాడు నరికినారు. ముందు అవి మా అకౌంట్లల్ల వెయ్. మీ ఇంటి కిరాయి మేమే కడ్తం. చెప్పెటోడు చెవిటోడైనా.. ఇనెటోడికైనా ఇజ్జతుండాలె కదా.. అన్నారు కేసీఆర్.నేను ఏమన్న మాట్లాడితే గిట్లెందుకు అన్నవ్ అంటరు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నన్ను బట్టేబాజ్ అన్నడు. ముఖ్యమంత్రిని గట్లనచ్చా. అన్నందుకు మీరు ఓటు తోనే సమాధానం చెప్పాలె. నా నోరు కూడా చెడ్డదే తెరిచినా అంటే తెల్లారె దాకా తిడ్త. కానీ నేను ముఖ్యమంత్రిని కదా. కేసీఆర్ మెత్తపడ్డడేందిరా అన్నరు. ఉద్యమంల మాట్లాడితే నిప్పులు రాలుతుండె. అది ఉద్యమం ఎప్పుడెట్ల మాట్లాడాల్నో అట్లనే మాట్లాడాలె. ఇన్నాళ్లు బాధ్యతతో మాట్లాడిన. తప్పనిసరి పరిస్తితుల్లోనే కోపమొచ్చి మాట్లాడుతున్నా.. ఈ చిల్లరగాళల్తో నాకు పంచాదే లేదు అన్నారు కేసీఆర్.

## విశాఖలోనే రెండో వన్డే స్పష్టం చేసిన బీసీసీఐ

పాస్‌ల విషయంలో మధ్యప్రదేశ్ క్రికెట్ సంఘం, బీసీసీఐ మధ్య వివాదం చోటుచేసుకోవడంతో ఆతిథ్యం విశాఖకు దక్కింది. భారత్, వెస్టిండీస్ మధ్య జరిగే రెండో వన్డేకు విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది అని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. బీసీసీఐ కొత్త రాజ్యాంగం ప్రకారం స్టేడియంలోని టికెట్లలో 90 శాతం విక్రయానికి ఉంచాలి.

దాంతో కేవలం 10 శాతం కాంప్లిమెంటరీ టికెట్లు మాత్రమే రాష్ట్ర సంఘాలకు ఉంటాయి. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం సామర్థ్యం 27,000 కావడంతో 2,700 కాంప్లిమెంటరీ పాస్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రకటనదారుల కోసం బీసీసీఐ సైతం కాంప్లిమెంటరీ కోటాలో వాటా కోరుతోంది. ఇందుకు ఎంపీసీఏ అంగీకరించకపోవడంతో వేదికపై సందిగ్ధం నెలకొంది. చివరికి విశాఖకు అవకాశం దక్కింది.

**ఇక పిన్‌కోడ్ తప్పనిసరి !**

సులభతరంగా మారుతుందని అధికారులు అంటున్నారు. ఇక నుంచి పొరపాట్లు దొర్లకుండా ఉండేందుకు ఈ-వే బిల్లు తీసుకునేటప్పుడు ఇన్‌వాయిస్‌లో అధిక విలువ నమోదు చేస్తే సంక్షిప్త సందేశాలు వస్తాయని జీఎస్టీఎన్ నెట్‌వర్క్ తెలిపింది.

## కె. కె. రాజు ఆధ్వర్యంలో బస్ పాస్ లు మరియు నోట్ బుక్స్ పంపిణీ



12వ వార్డు N.G.G.O.S కాలనీ లో గల GVMC ప్రైమరీ మరియు హై స్కూల్ లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజికవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో బస్ పాస్‌లు మరియు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కె కె రాజు, 12వ వార్డు వైస్సార్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముత్యం సూర్యారావు మరియు ఆర్.బన్నయ్య నాయుడు, రాము, అమ్మాజీ, రేష్మ, నవాబ్, మణికంత, ఆలి హాజరయ్యారు.

38వ వార్డు బర్మా కాలనీ GVMC హై స్కూల్‌లో కె.కె.రాజు ఆధ్వర్యంలో బస్ పాస్‌లు మరియు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యకరమానికి ముఖ్య అతిధిగా YSRCP ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె కె రాజు , 38వ వార్డు ప్రెసిడెంట్ బొడ్డు ఎర్రు నాయుడు , స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాయుడు తదితరులు హాజరయ్యారు.

## స్వచ్ఛఆంధ్ర మిషన్ స్వచ్ఛఆలయ విభాగంలో మొదటి స్థానం కైవశంచేసుకున్న సింహాచలం దేవస్థానం



సింహాచలం : రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర మిషన్ లో వివిధ క్యాటగిరీ లకి సంబంధించి మంగళవారం అవార్డులు ప్రధానంచేయగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల కేటగిరీకి సంబందించి స్వచ్ఛ ఆలయ అవార్డును అన్ని ఆలయాలను ప్రక్కకు నెట్టి మొదట స్థానం సింహాచలం దేవస్థానం కైవసం చేసుకుంది ఆలయంలో పరిసరాల పరిశుభ్రతను ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ స్వచ్ఛ ఆలయ అవార్డ్ ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినట్టు అధికారులు తెలిపారు మంగళవారం అమరావతిలో సీఎం నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా సింహాచలం దేవస్థానం ఈ ఓ కె . రామచంద్రమోహన్ ఈ అవార్డు ను అందుకున్నారు ఈ అవార్డ్ కైవశం చేసుకోవడంతో దేవస్థానం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## యం.వి.వి.ఎస్. మూర్తి సేవలు చిరస్మరణీయం

### ఘననివాళులర్పించిన జర్నలిస్టులు



విశాఖపట్నం : విశాఖ పార్లమెంటు సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, వుడా ఉపాధ్యక్షునిగా నిరంతరం ప్రజాసేవలో పరితపించిన డాక్టర్ యం.వి.వి.ఎస్. మూర్తి చిరస్మణీయులని ఎ.పి. వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పి. నారాయణ్‌లు కొనియాడారు. అమెరికాలో మూర్తి మృతి చెందిన నేపథ్యంలో బుధవారం ఇక్కడ పలువురు జర్నలిస్టులు ఫెడరేషన్ కార్యాలయంలో మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా, విద్యావేత్తగా మూర్తి అందించిన సేవలు అజరామరమన్నారు. విద్య, వైద్య రంగాల్లో అపారమైన సేవలు అందించిన మూర్తి ఆకస్మికంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం విచారకరమన్నారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మాధవరావు, కృష్ణమూర్తి నాయుడు, మల్లేశ్వర రావు, సూర్య, నగేష్ బాబు, చిన్న తదితరులు జర్నలిస్టులంతా పాల్గొని ఘననివాళులర్పించారు.

## పట్టుదల ఉంటే సాధించలేనిది లేదు

### జయంతి రాధాకృష్ణమూర్తి

ఆంధ్రాయూనివర్శిటీ : పట్టుదల, సాధించాలనే తపన కలిగి ఉంటే సాధించలేనిది ఏదీలేదని ఏయూ పూర్వ విద్యార్థి, పర్యావరణ శాస్త్రవేత్త జయంతి రాధాక్రిష్ణ మూర్తి అన్నారు. బుధవారం సాయంద్రం ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి అమెరికాలో పరిశోధనకునిగా తన ప్రస్థానాన్ని విద్యార్థులకు వివరించారు. భారతీయ విద్యార్థులకు శాస్త్ర సంబంధ జ్ఞానం అపారంగా ఉంటుందని, దీనికి ప్రత్యక్ష జ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టుదలతో తాను ఇంగ్లాంగ్‌లో కేవలం రెండు సంవత్సరాలలో పిహెచ్‌డిని పూర్తిచేసానన్నారు. రసానయ శాస్త్రంలో ఉన్నత విద్యను, పిహెచ్‌డిని పూర్తిచేసి ఇంజనీరిగ్ రంగంలో సైతం రాణించడం జరిగిందన్నారు. తాను ప్రతీ సంవత్సరం భారత్‌కు వచ్చి విద్యార్థులనుద్దేశించి ప్రసంగిచడం జరుగుతోందన్నారు.

తాను చదవుకున్న విశ్వవిద్యాలయంల నేడు ప్రసంగించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు.అనంతరం వర్సిటీ తరపున జయంతి రాధాకృష్ణ మూర్తిని వర్సిటీ వీసీ ఆచార్య జి. నాగేశ్వర రావు సత్కరించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ కుమార్ రాజ, ఆచార్య బి.మోహన వెంకట రామ్, డాక్టర్ ఎస్.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను బ్యాంకు అధికారులు అమలు చేయాలి

### విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు



విశాఖపట్నం : కేంద్రప్రభుత్వం సామాన్య ప్రజల ఆర్థిక స్వావలంభనకై పలు సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, వాటిని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులదేనని విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో లబ్ధిదారులకు సబ్సిడిపై అంద జేస్తున్న రుణాలపై బ్యాంక్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు, చిరువ్యాపారులకు, శిశు, తరుణ్, కిశోర్ పథకాలకు సంబంధించి ముద్రా రుణాలను మన రాష్ట్రంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు సక్రమంగా అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదని విచారం వ్యక్తం చేశారు.

అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అమాయకులైన లబ్ధిదారులను పలు కారణాలు చూపిస్తూ బ్యాంకుల చుట్టు తిప్పుతున్నారని వేల కోట్లు కాజేసి దేశం విడిచి పారిపోయే వారిని ఏమీ చేయరని ఎద్దేవా చేశారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని బ్యాంకు శాఖల అధికారులు సంక్షేమ పథకాలైన బీసీ, యస్‌సి, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు రుణాలను నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పెండింగ్ లేకుండా మంజూరు చేయాలన్నారు. అక్టోబరు 10 నాటికి పెండింగు మరియు గ్రౌండింగ్ యూనిట్ల వివరాలతో కూడిన నివేదికను తనకు సమర్పించాలని లేనిపక్షంలో సంబంధిత బ్యాంకర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు వంగలపూడి అనిత, గిడ్డి ఈశ్వరి, జాయింట్ కలెక్టర్ జి.సృజన, జెసి-2 డా.సిరి, ఇన్‌ఛార్జి ఎల్‌డిఎం.మూర్తి, బిసి, యస్‌సి, మైనార్టీ, కార్పొరేషన్ ఇడిలు గీతాదేవి, బి.వి.రమణ, ప్రభాకర్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## మూర్తి సేవలు శ్లాఘనీయము

### ఆంధ్రా యూనివర్శిటీ (టిఎన్‌టియుసి)

విశాఖపట్నం : ప్రముఖ విద్యావేత్త, పార్లమెంటు మాజీ సభ్యుడు, శాసన మండలి సభ్యుడు. తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకుడు. ఆంధ్రా యూనివర్శిటీ పూర్వ ఆర్థిక శాస్త్ర విభాగం పరిశోధకుడు, మృదుస్వభావి అయిన డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి అమెరికాలో జరిగిన కారు ప్రమాదంలో అకాలమరణం చెందడం విశాఖకే తీరని లోటని ఆంధ్రా యూనివర్శిటీ తెలుగునాడు కార్మిక సంఘం (టిఎన్‌టియుసి) తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ విషయమై విచారం వ్యక్తం చేస్తూ మూర్తి గీతం విద్యా సంస్థల ద్వారా వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న అపార విద్యావేత్త, వ్యాపారవేత్తగా ఖ్యాతి గడించిన వ్యక్తి అని, ఆయన సేవలు శ్లాఘనీయమని, ముఖ్యంగా జీవితం ఒక పుస్తకమనే దృక్పథంతో ఆంధ్రా యూనివర్శిటీ అర్థశాస్త్ర విభాగంలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి లోకంలో లేని లోటును భరించలేమని సమావేశంలో సంతాపం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి నాయకుడు పీతల అమరేంద్ర, ఒమ్మి నూకరాజు, బండారి దేముడు, తిత్తి సాయిబలరాం, జె.నాగేశ్వరరావు, వెంకటి గణేష్, రామారావు, కాంతారావు, దావీద్, నాయుడు, వెంకట కృష్ణ, బంగారమ్మ తదితరులు డాక్టర్ మూర్తి సంతాపానికి ఘన నివాళులర్పించారు.

## ఎం.వి.వి.ఎస్ మూర్తికి ఘననివాళి



భీమునిపట్నం : భీమిలి డివిజన్ టీడీపీ ఆధ్వర్యంలో స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, విశాఖపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, గీతం విశ్వవిద్యాలయం అధినేత ఎం.వి.వి.ఎస్ మూర్తి కాలిఫోర్నియాలో రోడ్డు ప్రమాదం లో ఆకాలమరణం చెందడంతో తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ కమిటీ అద్యక్షులు గంటా నూకరాజు, ప్రధానకార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డా ఎం.వి.వి.ఎస్ మూర్తి కి పూలమాలలు తో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నుండి రెండుసార్లు విశాఖపట్నం నుండి పార్లమెంట్ సభ్యులుగా పని చేసారని . గోల్డ్ స్పాట్ మూర్తి గా విశాఖ ప్రజలందరికీ సూపరిచితులని, ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేశారని, గీతం కాలేజీ స్థాపించి అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఇలాంటి మంచి వ్యక్తి ఈ విధంగా అకాల మరణం చెందడం తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ కి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, మారోజు సత్యవరప్రసాద్, బొండా నరసింహమూర్తి, గాడు సన్యాసినాయుడు , కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, కనకల అప్పలనాయుడు, మారోజు సంజీవకుమార్ , గిడుతూరి శ్రీనివాసరావు,బుత్తల అప్పారావు, ఊళ్ళ దుర్గారావు,గూడుపు రాజు, అప్పికొండ నూకరాజు, కంచెర్ల కామేష్ , ఎన్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## 5న డయల్ యువర్ యూనివర్సిటీ

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మెదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు డిప్యూటి రిజిస్ట్రార్(అడ్మిన్) ఎం.వి.వి.ఎస్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు 0891 2844455 నంబరుకు ఫోన్‌చేసి విద్యార్థులు నేరుగా తమ సందేహాలను వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోఇగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## గోకులంకు స్థల పరిశీలన



గొలుగొండ : మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న గోకులంకు స్థలాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ ఇంజనీరింగ్ అధికారి డి.విజయ్‌బాబు బుధవారం పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం సిబ్బందికి నిర్మాణానికి సంబంధించిన పలు సూచనలు సలహాలు ఆయన అందజేశారు. గోకుల ఏర్పాటుకు గొలుగొండ స్థలం చాలా అనుకూలంగా ఉందని సిబ్బందితో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా గొలుగొండ పశు వైద్యాధికారిని బి.అశ్విని, మాజీ సర్పంచ్ పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మూర్తి మరణానికి ప్రగాఢ సంతాపం

### విశాఖ నగర మాజీ మేయర్ రాజాన రమణి



విశాఖ సిటీ : పార్లమెంటు మాజీ సభ్యుడు, ప్రస్తుత శాసనమండలి సభ్యుడైన డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి ఆకస్మిక మరణం విశాఖ నగరానికే తీరని లోటని విశాఖ నగర మాజీ మేయర్ రాజాన రమణి తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం ఆమె మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తులలో డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి ఒకరని, విద్యాభివృద్ధికి పలు సంస్థలు స్థాపించి, ప్రముఖ కళాశాలయైన గీతం విశ్వవిద్యాలయాన్ని స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేసిన మహానుభావుడు ఆయన అని, అటువంటి మూర్తి మరణానికి తన తీవ్ర ప్రగాఢాన్ని ప్రకటిస్తూ వారి ఆత్మశాంతికి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు రాజాన రమణి.

## అగ్ని ప్రమాద బాధితులకు తక్షణ సాయంగా 20 వేలు అందజేత

- ఫిషింగ్ హార్బర్‌లో అర్థరాత్రి అగ్నిప్రమాదం - రెండు మరబోట్లు దగ్ధం
- అండగా నిలిచిన ఎమ్మెల్యే వాసుపల్లి
- సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం అంజేస్తా



వన్‌టౌన్ : ఆందోళన చెందకండి.. నేను అండగా వుంటానని విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో మరబోట్లకు జరిగిన అగ్నిప్రమాద బాధితులను ఓదార్చారు. బుధవారం అర్థరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మరబోట్ల యజమానులను ఓదారుస్తూ జరిగిన నష్టానికి కొంత సాయంగా రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిహారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. మత్స్యశాఖాధికారులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో మాట్లాడినట్టు తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ప్రమాదాలు మత్స్యకార కుటుంబాల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్థరాత్రి రెండు మరబోట్లు దగ్ధమయిన విషయాన్ని తెలుసుకున్న దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వెంటనే సంఘటనా స్థలికి చేరుకుని మత్స్యకార కుటుంబాలను ఆదుకున్నారు. దీనిపై అసెంబ్లీలో మాట్లాడి పరిహారం పెంపుకోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గనగళ్ల రామరాజు, సింహాద్రి ప్రసాద్, బర్రి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏఎస్పీ ఆరీఫ్ హఫీజ్



నర్సీపట్నం : అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్ అన్నారు. విశాఖ పోలీసు పజలతో మమేకం అవడం కోసం వారధి అనే కార్యక్రమం అన్ని ఏజెన్సీ ప్రాంతాలు, పట్టణాలు ముఖ్య గ్రామాల్లో ఏర్పాటు చేయటం జరిగింది. దీనిలో భాగంగా బుధవారం అయ్యన్నకాలనీలో పోలీసులు పర్యటించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ అనుమానితుల వివరాలు, కొత్తగా వచ్చిన వారి యొక్క వివరాలు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారి వివరాలు తెలుసుకొనుటకు వీలుంటుందన్నారు. యువతకు క్రీడా రంగంలోపై దృష్టిసారిం చాలన్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ ఎస్.సింహాద్రినాయుడు, రూరల్ ఎస్సై శ్రీను, రోలుగుంట ఎస్సై హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీవీఎస్ మూర్తి అకాల మృతికి సిపిఎం సంతాపం

విశాఖపట్నం : గీతం విద్యాసంస్థల అధినేత, మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి అకాల మృతికి సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుంది. ఎం.వి.వి.ఎస్.మూర్తి విద్యావేత్తగా అనేక మందికి విద్యా ప్రధాతగా పేరు గాంచారు. విశాఖ పట్నంతో తన రాజకీయ జీవితం ఎంతో పెనవేసుకున్నది.

రెండు పర్యాయాలు ఎంపిగాను, ఎమ్మెల్సీగాను గెలిపొందారు.

ఆయన అకాల మృతి వారి కుటుంబానికి తీవ్రమైన లోటు. వారి కుటుంబ సభ్యులకు మా ఆత్మీయ సానుబూతిని తెలియజేస్తున్నాం.

# విజయభాను

## సంపాదకీయం

### క్యాన్సర్ మహమ్మారిని తొలగించాలి

ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న క్యాన్సర్‌పై ప్రత్యామ్నాయ వైద్య విధానంలో విజయం సాధిస్తున్న వైద్య శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన జేమ్స్ అలిసన్, జపాన్‌కు చెందిన తాసుకు హోంజోలకు వైద్య నోబెల్ దక్కటం ముదావహం. వీరిద్దరికి 2014లోనే ఆసియా నోబెల్‌గా ఖ్యాతిగాంచిన టాంగ్ ప్రైజ్ లభించింది. వీరిద్దరూ క్యాన్సర్‌ను ఎదుర్కోవటం, దాని నివారణపై సంప్రదాయ విధానానికి భిన్నంగా తమ పరిశోధనలు సాగించి విజయం సాధించారు. ఆసియా నోబెల్ గెల్చు కున్న వీరికి తదుపరి నోబెల్‌కు దారి సుగమమైందని ప్రపంచం నాడే గుర్తించింది. ఈ నేపథ్యంలోనే వీరిద్దరికీ వైద్యంలో నోబెల్ ప్రకటన ఊహించిందీ, ఆహ్వానించదగిందే. వీరు మనిషి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచటం ద్వారా క్యాన్సర్ ముప్పు నుంచి ఎలా బయటపడచ్చో కనుగొన్నారు. సాధారణంగా క్యాన్సర్ వ్యాధి సోకిన శరీర భాగాన్ని తొలిగించి, ఆ భాగంపై ఔషధ ప్రయోగంతో దాని తీవ్రతను తగ్గిస్తూ క్రమంగా దాన్ని నివారించటం చేస్తారు. లేదా నేరుగా క్యాన్సర్ కణాలనే లక్ష్యంగా చేసుకొని చికిత్స కొనసాగిస్తారు. దీనికి భిన్నంగా రోగనిరోధక శక్తిని పెంచటం ద్వారా క్యాన్సర్‌ను ఎలా నియంత్రించవచ్చో తమ పరిశోధనల ద్వారా రుజువు చేశా రు. తద్వారా ప్రపంచానికి వైద్యశాస్త్రంలో కొత్త దారులు వేసిన అలిసన్, హోంజోలు వైద్య నోబెల్‌కు అసలైన అర్హులు. ఈ సందర్భంగానే వీరి పరిశోధనలు మరింత ముందుకుసాగి అన్నిరకాల క్యాన్సర్‌ల నుంచి మానవాళిని విముక్తి చేసే దిశగా సాగాలని ఆకాంక్షిద్దాం. క్యాన్సర్ అనగానే చాలామంది ఒక వ్యాధి అనుకుంటారు. లేదా ఒకటే వ్యాధిగా భావిస్తారు. నిజానికి క్యాన్సర్ అనేది అనేక వ్యాధుల సమాహారం. వైద్యుల పరిభాషలోనే వివిధ రకాల క్యాన్సర్లు 120 దాకా ఉన్నాయి. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యమయమైన ఆహారపదార్థాల కారణంగా క్యాన్సర్ నానాటికీ పెరుగుతు న్నది. కూరగాయలు, పండ్లు, పాలు, నీళ్లలో విషపదార్థాల అవశేషాలుండటం ఆందోళన కలిగించేదే. పసిపిల్లలు కూడా తల్లిపాలలోని విషపదార్థాల మూలంగా క్యాన్సర్ బారినపడుతున్న తీరు అత్యంత ఆందోళనకరం. మన దేశంలోనే ఏటా ఏడు లక్షల మందికి కొత్తగా క్యాన్సర్ సోకుతున్నది. వీరిలో దాదాపు ఐదున్నర లక్షల మంది క్యాన్సర్ కారణంగా చనిపోతున్నారు. అంటే క్యాన్సర్ వ్యాధి సోకిన వారిలో 20 శాతం మంది మాత్రమే బతుకుతున్నారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో కూడా క్యాన్సర్ వచ్చిన తర్వాత జీవితకాలాన్ని సగటున మరో ఐదేండ్లు పొడిగించడం సాధ్యమవుతున్నది. ఈ సగటు పొడిగింపు గతంలో 40 శాతం ఉంటే అదినేడు 60 శాతానికి పెరిగింది. ఇప్పటికీ దేశంలో రోజుకు 1300 వందల మంది క్యాన్సర్‌తో చని పోతున్నారు. 2014లో చూస్తే ఐదు లక్షల మంది చనిపోయారు. అయితే క్యాన్సర్‌పై జాతీయంగా, అంతర్జాతీయంగా వైద్యశాస్త్రం ద్వారా, సామాజిక చైతన్యం ద్వారా పెద్ద యుద్ధమే ప్రకటించటం జరిగింది. దేశదేశాల్లో క్యాన్సర్ కారకాలను గురించి ప్రచారం చేయటం, నివార ణ చర్యలు తీసుకోవటం గురించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటన్నింటి కారణంగా గతంతో పోలిస్తే ఇది ఎంతో మెరుగని చెప్పుకున్నా జీవిత కాలా న్ని పొడిగించటం మాత్ర మే చేయగలుగుతున్న మనం క్యాన్సర్‌ను పూర్తిగా రూపుమాపలేకపోతున్నామనేదే సమస్య. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాప్తి గురించిన గణాంకాలు చూస్తే ఆధునిక అభివృద్ధికి తలమానికంగా చెప్పుకుంటున్న అమెరికాలోనే క్యాన్సర్ ఎక్కువగా ఉంటున్నది. ఏటా అమెరికాలో 16 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీన్ని బట్టి ఆధునికాభివృద్ధికీ, క్యాన్సర్‌కు అవినాభావ సంబంధం ఉన్నట్లు బోధపడుతున్నది. దీన్ని సరైన రీతిలో గుర్తించి, నివారణ, ప్రత్యామ్నాయ మార్గాల్లో పయనించినప్పుడే క్యాన్సర్ మహమ్మారి నుంచి తప్పించుకోగలం అనేది నిజం. ఆ దిశగా ఇప్పటికైనా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైంది. మనిషిని రోగపీడితున్ని చేస్తున్న ఆధునిక జీవనశైలిలో సమూల మార్పులకు అంకురార్పణ చేస్తూనే, ప్రత్యామ్నాయ వైద్య విధానాలకు కూడా పెద్దపీట వేయాలి. క్యాన్సర్‌నే తీసుకుంటే.. ఇవ్వాళ క్యాన్సర్ ను నియంత్రించటం కోసం చేస్తున్న కీమో థెరపీ అనేదే పెద్ద అశాస్త్రీయమని విమర్శలొస్తున్నాయి. కీమోతో నిర్దేశిత అవయవం, చోటులో క్యాన్సర్ కొంత తగ్గుముఖం పట్టినా, అది శరీరంలోని మిగతా భాగాలన్నింటికీ విస్తరించటానికి కారణమవుతున్నదని తాజా అధ్యయనాలు అంటున్నాయి. అలాగే మధుమేహం (షుగర్) నియంత్రణ కోసం ఇస్తున్న మాత్రలు కూడా పెద్ద అశాస్త్రీయమని ప్రత్యామ్నాయ ప్రకృతి వైద్య విధానం చెబుతున్నది.

## ఎంవిఎస్ మూర్తికి ఘననివాళి



అనకాపల్లి : తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన, మహా నాయకుడు ఎంవిఎస్ మూర్తి మంత్రి అయ్యన్న పాత్రుడు తనయుడు విజయ్ అన్నారు. నెహ్రు చౌక్ జంక్షన్ వద్ద, ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎంవిఎస్ మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, డాక్టర్ నారాయణరావు, కొణతాల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటించిన సీతారాం

అనకాపల్లి : అనకాపల్లి జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారం కోడూరు, భూపతిపాలెం గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాల్లో జనసేన పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా సీతారాం మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజలకు సేవ చేయడానికే పార్టీ పుట్టిందని అన్నారు. గ్రామస్థులకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## జగన్ రావాలి...జగన్ కావాలి...

### దక్షిణ నియోజకవర్గంలో ఇంటి ఇంటికి జగనన్న నవరత్నాలు



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 26 వ వార్డ్ లో వార్డ్ అధ్యక్షుడు అలుపనక కనకరెడ్డి ఆధ్వర్యంలో పండా వీధి నుండి మొదలైన జగన్ రావాలి - జగన్ కావాలి ఇంటిఇంటికి నవరత్నాలు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా వైయస్ఆర్ సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి హాజరయ్యారు. ముందుగా వార్డ్ లో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ చిన్నదుర్గాలమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వార్డ్ లోని పండా వీధి, చిన్నదుర్గాలమ్మ గుడి ,ప్రసాద్ గార్డెన్స్, పాతబస్టాండ్, 78,79,80 బూత్ ల యారియాలలో పర్యటించారు. దుర్గమంబ సమాజం, అంబేద్కర్ సేవ సేవా సంఘం మహిళలు డాక్టర్ అన్నకి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ ... ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ , బి. సుబ్రహ్మణ్యం , ూా.అదివిష్ణు రెడ్డి , ఎస్ కె యాసిన్ , బత్తుల రాము, సుబ్బిరెడ్డి , దుర్గాప్రసాద్ , పీ రమణమ్మ, సూరీడమ్మ, మూర్తి యాదవ్ మహ్మద్ అలీ,తదితరులు పాల్గొన్నారు.



*విశాఖ ఉత్తర నియోజకవర్గం 35 వార్డ్ కప్పరాడ లో తాజ్ ఉద్దిన్ బాబా గందోత్సవం ( ఊరుసు ) కార్యక్రమంలో పాల్గొని ముస్లిం మతపెద్దలు ఆశీర్వాదం పొందుతున్న కళా హాస్పిటల్ అధినేత , విశాఖ దక్షిణ నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి .అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పేదవారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న మీరు వైద్య రంగంతో పాటు రాజకీయాల్లో కూడా విజయం సాధించి మరింత మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి బరోసాగా నిలవాలని కోరారు . పీవీ రమణమూర్తి మాట్లాడుతు అల్లా దయవల్ల నేను ప్రజాసేవకు అంకితమవుతానని హామీ ఇచ్చారు .*

## కవి సమయం

### గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: దశమి రా.7.45; పుష్యమి రా.7.51; ఉ.శే.వ.6.26వ | గురువారం 04-10-2018

**మేషం** : వాదోపవాదాలకు దూరంగా ఉండటం మంచిది. నిరుద్యోగులకు ఒక ప్రకటన కొత్త ఉత్సాహం కలిగిస్తుంది. స్త్రీలకు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆర్థిక స్థితి మెరుగుపడటంతోపాటు రుణ విముక్తులు అవుతారు. **వృషభం** : వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకం. స్త్రీలకు వస్త్రములు, అలంకరణలు, విలాస వస్తువుల పట్ల ఆకర్షణ పెరుగుతుంది. వాణిజ్య ఒప్పందాలు, స్థిరచరాస్తుల లావాదేవీల్లో ఏకాగ్రత వహించండి. గత కొంతకాలంగా మీరు అనుభవిస్తున్న ఒత్తిళ్లు, చికాకులు క్రమంగా తొలగిపోతాయి. **మిథునం** : ఉద్యోగస్తుల సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థులకు ధ్యేయంపట్ల ఏకాగ్రత చాలా అవసరం. **కర్కాటకం:** అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. లీజు, ఏజెన్సీ, స్థిరాస్తుల కొనుగోళ్ల విషయంలో తొందరపాటుతనం కూడదు. దంపతుల మధ్య కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఏజెంట్లు, మార్కెటింగ్ రంగాల వారి టార్గెట్లు పూర్తి కాగలవు. సేవ, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. దేవాల యాలను దర్శిస్తారు. **సింహం:** కుటుంబ సమస్యలు తీరి, ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు సంభవిస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో మార్పు వస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకరిస్తారు. తలపెట్టిన పనులు కొంత ఆలస్యంగా నైనా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యే సూచన లున్నాయి. **కన్య:** ఆస్తి వ్యవ హారాల్లో ముఖ్యుల ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తారు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు చేపడతారు. ఉద్యోగస్తులకు తోటివారితో సమస్యలు తలెత్తుతాయి. నిరుద్యోగ యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి నిరుత్సాహం కలిగి స్తుంది. **తుల:** ఆర్థిక లావాదేవీలు, కీలకమైన వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిత్యా వసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసిరాగలదు. కుటుంబ సౌఖ్యం, ఆత్మీయులతో వినోదాలు వంటి శుభ పరిణామాలుంటాయి. **వృశ్చికం:** స్త్రీల మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతారు. ఉద్యోగయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసు కోవలసి ఉంటుంది. దూరపు బంధువుల నుంచి బహుమతులను అందుకుంటారు. చేతి వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. **ధనుస్సు:** స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొన సాగు తాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది. నూతన పెట్టుబడులు, టెండర్లు అనుకూలిస్తాయి. **మకరం:** విద్యార్థులు నిరంతర కృషివల్ల అభివృద్ధి పొందుతారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. ఆస్తి వ్యవహారాలకు సంబంధించి సోదరులతో ఒక అవ గాహనకు వస్తారు. వృత్తుల వారికి, ఏజెంట్లు, బ్రోకర్ల శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు అనుకూలిస్తాయి. **కుంభం:** రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపులవల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. ప్రింటింగ్, బైండింగ్ పనివారలకు మందకొడిగా ఉంటుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవ హారాలలో ఏకాగ్రత అవసరం. ఉద్యోగస్తుల కార్యదీక్ష, **మీనం:** దైవదీక్షలు, సామాజిక సేవలపట్ల ఆసక్తి పెరుగుతుంది. వృత్తుల వారికి అన్ని విధాలా కలసి రాగలదు.

## ఆత్మ సాక్షాత్కారం...

### సంకీర్తన



కర్మమార్గంలో-ఏదో ఒక కర్మయందు మనసు ను లగ్నం చెయ్యడంవల్ల మనసు నిలిచిపోతుంది. భక్తిమార్గంలో మనసుని సర్వదా ఇష్టదైవం మీదికి పోనిచ్చి, ఆ ప్రార్థన పూజ సేవలలో మనసుని వుంచడంవల్ల కొంతకాలానికి ఆ మూర్తియందే లగ్నమై నిలబడిపోతుంది. అన్ని మార్గాలలో భక్తి మార్గం సులభం. నీ ఇష్టదైవం పటంగాని, విగ్రహం గాని, నీ మనసులో తీరికైనప్పుడల్లా ధ్యానించుకో- దానివల్ల నీ మనసు నిలబడిపోతుందికర్మ చేయ డంలో మనం స్వతంత్రులం. కాని, కర్మఫలాన్ని అనుభవించడంలో అస్వతంత్రులం. దీన్నిబట్టి కర్మఫలాలు ఇచ్చేవాడు ఒకడున్నాడని తెలుస్తుంది. అతనికే పరమాత్మ అని పేరు.ఎవరు ఈ మానవ జన్మతో పాటు, సమస్త శక్తుల్ని మనకు ప్రసాది స్తున్నారో, ఎవరిని ఈ విశ్వమంతా ఎల్లవేళల ఉపాసిస్తుందో, ఎవరి ఆజ్ఞను సమస్త దేవతలు శిరసా వహిస్తున్నారో, ఎవరిని ఆశ్రయిస్తే మోక్షం లభిస్తుందో, ఎవరిని ఆశ్రయించకపోతే మళ్లీమళ్లీ జన్మలెత్తవలసి వస్తుందో- అట్టి దేవుణ్నే మొక్కాలని వేదం చెబుతుంది.

**ఉపనిషత్తులు ఏం చెబుతున్నాయి**

అసత్యాన్ని విడిచిపెట్టి సత్యాన్ని... చీకటిని విడిచిపెట్టి ప్రకాశాన్ని... మృత్యువును విడిచిపెట్టి అమృతాన్ని చేరుకోవాలని ఉపనిషత్తులు ప్రబోధి స్తున్నాయి

**'సత్', 'జ్యోతి', 'అమృత'** శబ్దాలు పరమాత్మకే వర్తిస్తాయి. ప్రపంచం అసత్తు. అనగా సత్యం కానిది. పరమాత్మ సత్యం. కనుక అతడు సత్య స్వరూపుడు. అజ్ఞానమే చీకటి. పరమాత్మ పూర్ణ జ్ఞానం కలిగినవాడు. అతని జ్ఞానమనే వెలుగులో మన అజ్ఞానమనే చీకటి పటాపంచలమవుతుంది. కనుక పరమాత్మ 'చిత్' స్వరూపుడు. మనం మర్త్యు లం. అనగా మృఎత్యు ముఖంలో ఉన్నవారం. ఎప్పుడేమవుతుందో తెలియదు. ఇలాంటి మృత్యు వు నుంచి మనం బయటపడాలి. కనుక అమృత సిద్ధి పొందాలి. అమృతం అంటే శాశ్వతానందం. అది పరమాత్మలోనే ఉంది. కనుకనే ఆయన ఆనందస్వరూపుడు. అందుకే మనం ఎల్లవేళలా సచ్చిదానంద స్వరూపుడెన పరమాత్మనే ధ్యానిం చాలి. కనిపించే ఈ స్థూల ప్రపంచానికి మూల కారణమైన ప్రకృతి కూడా సత్ పదార్థమేకాని, అది జ్ఞానరహితమైనది. అనగా దానికి తెలివిలేదు. కనుక పరమాత్మకు బదులుగా ఈ జడ ప్రకృతిని ఎవరు ధ్యానిస్తారో వారు దుఃఖ రూపమైన అంధకారంలో పడిపోతారని వేదం చెబుతుంది. సర్వజ్ఞుడెన పరమాత్మ జడప్రకృతి కంటే భిన్నమైనవాడు. ప్రకృతి కారణంగా కలిగిన విశ్వానికి ఆకారం ఉంది. కాని అతనికి లేదు.

పరమాత్మ సర్వాంతర్యామి కనుక అతనిని పిలువలేం. సర్వాధారుడు కనుక అతనికెలాంటి ఆసనం ఇవ్వజాలం. ఎల్లప్పుడూ పవిత్రంగా ఉం టాడు కనుక అర్ఘ్య పాద్యాదులు సమర్పించలేమని శంకర భగవత్పాదులు 'పరాపూజా' అనే గ్రంథంలో శ్లోక రూపేణా రాశారు. జడానికి బదులు జ్ఞానాన్ని ఆశ్రయిం చడం వల్లనే ముక్తి లభిస్తుందని సాంఖ్య దర్శనం చెబుతుంది.ఈ దర్శనంలోనే ధ్యానమంటే ఏమిటో స్పష్టంగా ఉంది.విషయరహితమైన మనస్సుకే ధ్యానం అని పేరు. శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనే అయిదూ విషయాలు. వీటి నుంచి మనస్సు పూర్తిగా వెదొలగినప్పుడే ధ్యానానికి అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా ఆత్మ మనస్సు నుంచి కూడా విడివడి పరమాత్మ ధ్యానంలో మునిగిపోవాలి.

**ఈశ్వర సాక్షాత్కారం**

మనం ఎవరిని లక్ష్యంగా చేసుకొని ధ్యానిస్తు న్నామో, ఆ పరమాత్మకు సంబంధించిన జ్ఞానమే ప్రవాహరూపంలో ఉండాలి. పరమాత్మ సర్వ వ్యాపకుడెనప్పటికీ కేవలం మన హృదయంలో ఉన్న ఆత్మలోనే ఆయన దర్శనమివ్వగలడు. దీన్నే ఈశ్వర సాక్షాత్కారమని మన పెద్దలు చెప్పినారు. పరమాత్మ జడపదార్థం కాదు కనుక కనిపించడు. కాని, మన అనుభవంలోకి వస్తాడు.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# అప్పన్న కేశ ఖండన శాల నూతన భవనం భక్తులచే ప్రారంభం



సింహాచలం : సింహగిరిపై అప్పన్న భక్తుల సౌకర్యార్థం సు మారుకోటి నలబై ఎనిమిది లక్షల రూపాయ లతో నూతనంగా నిర్మించిన రెండు అంతస్థుల నూతన కేశ ఖండన శాల భవనాన్ని బుధ వారం భక్తులుచే అధి కారులు ప్రారంభింప చేశారు. ఈ నూతన భవనాన్ని పాత కేశఖండన శాలకి ప్రక్కనే నిర్మించారు రోజు రోజు కి పెరుగుతున్న భక్తుల రద్దీ కారణంగా పాత భవనంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న నేపథ్యంలో ఈ భవనం నిర్మించారు సుమారు పద్దెనిమిది వందల మంది భక్తులు ఎండకు వానకు గురికాకుండా క్యూ లైన్లలో వేచి ఉండవచ్చని భక్తుల సౌకర్యార్థం లాకర్లు మరియు విశ్రాంత హాలుకూడా ఏర్పాటు చేశారని అధికారులు తెలిపారు

# ఎంవివిఎస్.మూర్తి మృతికి టిఎస్సార్ సంతాపం

విశాఖపట్నం : శాసనమండలి సభ్యులు, గీతం కళాశాల అధినేత ఎంవివిఎస్.మూర్తి మృతికి రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి సంతాపాన్ని తెలిపారు. మూర్తి గత 40 ఏళ్లుగా సుపరిచితులని, ఆయన ఎంతో కావలసిన మిత్రులని, అభిమానించే వ్యక్తి అని టిఎస్సార్ అన్నారు. గీతం కళాశాలను ఏర్పాటు చేసి విద్యారంగంలో సేవలందించిన మూర్తి అకాల మరణం విశాఖకు తీరని లోటన్నారు. ఆయన మృతి బాధాకరమని పేర్కొంటూ మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని టిఎస్సార్ తెలియజేశారు.

### బసవపున్నయ్య మృతికి సంతాపం

వెలువోలు ట్రస్టు వ్యవస్థాపకులు బసవ పున్నయ్య మృతికి టి.సుబ్బరామిరెడ్డి సంతాపాన్ని తెలిపారు. బసవపున్నయ్యతో తనకు 40 ఏళ్లుగా సన్నిహితుడిగా, మిత్రుడిగా అనుబంధం వుందన్నారు.సామాజిక, సాహితీ కార్యక్రమాలు నిర్వహిం చడంలో బసవపున్నయ్య ముందుం డేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. బసవ పున్నయ్య మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ బసవ పున్నయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని టిఎస్సార్ తెలిపారు.

# మరుపాక విద్యార్థుల ప్రతిభ

రావికమతంవిశాఖలో జిల్లా స్థాయిలో జరిగిన ఎలోక్యూషన్ స్పీచ్ కాంపిటేషన్‌లో మరుపాక మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. ఈ మేరకు పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన పాఠశాల విద్యార్థి జివిఎల్ అరవింద్‌కు విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు రూ.10వేలు చెక్కు అందజేశారు. అలాగే ఇదే పాఠ శాలకు చెందిన నరేంద్ర, మంజూషకు ద్వితీయ, తృతీయ బహు మతులు లభించాయి.

## ఎస్.ఓ.ఎస్ విలేజ్ లో హెల్త్ క్యాంపు

భీమునిపట్నం : స్థానిక ఎస్.ఓ.ఎస్. విలేజ్ లో గాంధీజీ జయంతి పురస్కరించుకొని మంగా శివప్రసాద్ ఆద్వర్యంలో డాక్టర్ ఎన్.ఎల్. రావు, పిల్లలకు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు.

# అంగరంగవైభవంగా సీతారాముల కళ్యాణం





విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణ ప్రాంగణం శ్రీరామ నారాయణంలో సీతారాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 7 గంటలకు స్నపనము, అభిషేకం గావించారు. అనంతరం 10 గంటలకు అర్చకులు చాణక్య, అనిల్, శ్రీహర్ష, సురేష్, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగవైభవంగా చేశారు.

ఈ కళ్యాణో త్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, చంద్రకళ, నాగరత్నమ్మ, ఆలయ పరిపాల నాధికారి ఉమామహేశ్వరరావు, శ్రీని వాసరాజు, ఎం వి రమణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్-కాంగ్రెస్ పార్టీ అభయహస్తం

భీమునిపట్నం : తగరపువలస లో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు మేరకు ఇంటింటికి కాంగ్రెస్-కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ చెరవేయాలనే కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కోరాడ లక్ష్మణ కుమార్ పాల్గొన్నారు. స్థానిక 8,9 వార్డులలో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2నుంచి నవంబర్ 19వరకూ అన్ని వార్డుల లో ఇంటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసు కుంటామని చెప్పారు. అంతే కాకుండా 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిన వెంటనే చేపట్టే కార్యక్రమాలు తెలియ జేసారు. ఎ.పి కి ప్రత్యేక హోదాపై తొలి సంతకం, రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ తదితర అంశాల గురించి తెలియజేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ.రామునాయుడు,పి.సి.సి అర్గ నైజింగ్ సెక్రెటరీ కదిరి జగన్నాథం కాంగ్రెస్ పార్టీ నాయుకులు ఎం.వి.వి. సత్యనారాయణ (దేముడు), వెంకటరావు,రమణ, ఎల్లపు సత్యారావు,పాసి స్వర్ణలత,నమో నారయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీసాయి మందిరంలో
# దేవీ నవరాత్రి ఉత్సవాలు

భీమునిపట్నం : స్థానిక శ్రీ షిర్డీసాయి మందిరం లో అక్టోబర్ 10 నుంచి 19 వరకూ ఆరయ ధర్మకర్త అంపోలు శేషగిరి శర్మ తెలి పారు. బాబా మహాసమాధి చెంది 100 ఏళ్ళు పూర్తయిన సంద ర్భంగా ఈ ఉత్సవాలు జరపనున్నట్లు తెలిపారు. పూజలు ప్రతీరోజూ ఉదయం 7.30 నుండి రాత్రి 7.30వరకూ పూజలు జరుగునని అన్నారు. పూజా కార్యక్రమాలు చేయించు కోవలసిన భక్తులు ముందుగా ఆలయ ధర్మకర్తలకు తెలియజేయాలని ఆయన కోరారు.

# ఆత్మబంధువు దూరమయ్యారు

- ఎమ్మెల్సీ మూర్తి మరణం తీరని లోటు
- మేడపాటి స్వాతి కృష్ణారెడ్డి



విశాఖపట్నం: బహుముఖ ప్రజ్ఞాశాలి, మాజీ ఎంపీ, వుడా మాజీ ఛైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవివిఎస్.మూర్తి మరణం తీరని లోటని తెలుగుదేశం పార్టీ నాయకులు, స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్ స్వాతి కృష్ణారెడ్డి మేడపాటి భావించారు. స్వాతి ప్రమోటర్స్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళా అధ్యక్షురాలు అన్నంరెడ్డి వాణి, కొట్ర కన్నారావు, గుజ్జు మురళీకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో కేజిబివి విద్యార్థి ప్రథమస్థానం



సబ్బవరం: స్థానిక కేజిబివి విద్యార్థిని వేచలపు అనీషా కేజిబివిలో 10వతరగతి చదువుతుంది. జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో ప్రథమస్థానం పొందింది. ఈపోటీలు విశాఖ జిల్లా చంద్రంపాలెం హైస్కూల్లో జరిగాయి. వ్యాసరచన పోటీలలో ప్రథమస్థానం పొందిన విద్యార్థిని వేచలపు అనీషాను అభినం దించి మన రాష్ట్ర మానవ వనరులు మరియు విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు స్వచ్ఛత సేవా సర్టిఫికెట్ మరియు పదివేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న నవరత్నాలతో ప్రజలకు మంచిరోజులు

- రావాలి జగన్ కావాలి జగన్
- కార్యక్రమానికి విశేష స్పందన
- వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు)



అచ్యుతాపురం: జగనన్న నవరత్నాలతో ప్రజలకు మంచిరోజులు రాబోతున్నాయని వైయస్ఆర్‌సీపీ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త యు.వి.రమణమూర్తిరాజు (కన్న బాబు) అన్నారు. బుధవారం మండలంలోని 'తిమ్మరాజుపేట, హరిపాలెం అందలాపల్లి గ్రామాలలో రావాలి జగన్ కావాలి జగన్ కార్య క్రమంలో ఆయన ఇంటింటికి తిరిగి నవరత్నాల పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రతి పల్లెలోను రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. వై.యస్.రాజశేఖర్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలలో విద్యా ర్థులు, రైతులు, డ్వాక్రామహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్‌సీపీ నాయ కులు, మాజీ డిసిసిబి ఛైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) వైయస్ ఆర్‌సీపీ జిల్లా యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము), మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనువాసరాజు, వైకాపా మండల అధ్యక్షులు మారిశెట్టి సూర్య నారాయణ, నర్మాల కుమార్, దేశంశెట్టి శంకర రావు, పిన్నంరాజు వాసు, గండి బోయిన వెంకట్, చేపల శ్రీరాములు, అధిక సంఖ్యలో వైయస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి స్వచ్ఛతే సేవా అవార్డు



అవార్డు అందుకుంటున్న ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ సుధాశారదా

నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి స్వచ్ఛతే సేవా అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆసుపత్రి సూపరిం డెంటెంట్ ఎన్‌విఎస్. సుధా శారదకు అందజేశారు.

గాంధీ జయంతిని పురస్కరించుకొని విజయ వాడలో ఈ అవార్డును ఆమె అందుకున్నారు.

ఈ సందర్భంగా సుధాశారదా మాట్లాడుతూ ఆసుపత్రి స్వచ్ఛతే సేవ అవార్డు రావడానికి కారణమైన ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**
**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
**2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )**
**2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.**
**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**
**Contact: 9441426955, 7396221464**

# బోర సూర్యనారాయణ రెడ్డి దంపతులకు సన్మాన కార్యక్రమం

భీమునిపట్నం : స్కూల్ గేమ్ ఫెడరేషన్ తగరపువలస ఆధ్వర్యంలో బోర సూర్య నారాయణ రెడ్డి దంపతులకు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో సన్మానం చేసారు. ఈ సందర్భంగా భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, జడ్పీటీసీ సరగడ అప్పారావు, సి.ఐ బాలసూర్యారావు, హెచ్.ఎం తదితరులు దంపతులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ నేటికి 81ఏళ్ళు పూర్తి అయిన ఆయన ఆటల్లోచురుగ్గా పాల్గొంటున్నారని అన్నారు. క్రిందటి ఏడాది రిటైర్మెంట్ తీసుకున్నారని చెప్పారు. 64 ఏళ్ళు క్రీడలలో రాణించారని, గతంలో నేషనల్, స్టేట్ తరపున ఆడి ఎన్నో బహుమతులు పొందినట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో వాలీబాల్, టెన్నీస్ ఆటలలో కూడా సూర్యనారాయణ రెడ్డి రాణించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా కనకరావు అవార్డు అందజేత



నాతవరం : నాతవరం గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛతే సేవా అవార్డు సాధించడంతో గాంధీ జయంతిని పురస్క రించుకొని నాతవరం పంచాయతీ ప్రత్యేకాధికారి అయిన తహశీల్దార్ పి. కనకారావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు ఎంపిపి శింగంపల్లి సన్యాసి దేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, అధికారులు, పలువురు అభినందనలు తెలియజేశారు

## బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన విశాఖపట్నం బస్తీ, అక్కయ్యపాలెం, NGGO's Colony, డోర్ నెం.49-38-24 రు కాాలు మల్లిపూడి (లేటు) సీతారామస్వామి గారి కుమారుడు శ్రీ మల్లిపూడి లక్ష్మణమూర్తిగారు ఇచ్చిన బోగట్టా ప్రకారం, ఇందుమూలంగా ప్రజలు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటుకు మురళీనగర్, సర్వే నెం.54రులో 266.66 చాగాలు గల స్థలం యొక్క రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.529/2013రు ద్వారా దాఖలు పడియున్నది. ఈ డాక్యుమెంట్ గల ఆస్థికి సంబంధిత లింకు డాక్యుమెంట్లు

1) 2225/2008 తేది.20-10-2008
2) 421/2008 తేది.05-12-2007
3) 4/1970 తేది.20-08-1970. కలవు. కాగా

నా క్లయింటు తేది.20-08-2018 దిన అక్కయ్యపాలెం నుండి NGGO's కోలనీకు బైక్ మీద వెళ్తుండగా మార్గమధ్యలో పై ఉదహరించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు పోయినవి.

కావున పై ఉదహరించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు ఎవరికైననూ దొరికినయెడల ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చగలరు. వారికి తగు పారితోషకము ఇవ్వబడును.

K.PYDI RAO (K.P), Advocate,
Sangam office Bus stop,
Akkayyapalem,
Visakhapatnam.
Cell : 98483 25374

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ద్వితీయస్థానం సాధించిన ప్రతిభ విద్యార్థులు

## ఏపీ సీఎం కప్ రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపికైన ప్రతిభా విద్యార్థులు



సబ్బవరం : సబ్బవరం ప్రతిభా విద్యాలయం విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లో రాణిస్తున్నారు. ఏపీ సీఎం కప్ రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపికైన ప్రతిభా విద్యార్థినీ, విద్యార్థులను బుధవారం స్కూల్ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ అభినందించారు. సెప్టెంబర్ 1వతేదీన ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో సీతమ్మధారలో జరిగిన ఏపీ సీఎం కప్ జిల్లాస్థాయి టోర్నమెంట్.కామ్ సెలక్షన్‌లో ప్రతిభా పాఠశాల విద్యార్థులు యు-17 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం, యు-17 బాలికల విభాగంలో ద్వితీయస్థానం, యు-14 బాలికలు విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఏపీ సీఎం కప్‌కి రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపికైన ప్రతిభా విద్యార్థులు యు-17 విభాగంలో పి.యశ్వంత్, జివిఎస్ఎల్.ధర్మేంద్ర, ఇందుమతి, యు-14 విభాగంలో ఎ.బద్రీ, ఎస్.మణిశ్రీ, జి.ధనుష్ ఎంపికైనారు. గత నెల 27, 28న చంద్రంపాలెం జెడ్‌పిహెచ్ స్కూల్‌లో జరిగిన 'వైజాగ్ కలెక్టర్ కప్' బాలుర విభాగంలో ద్వితీయస్థానం, బాలికల విభాగంలో తృతీయస్థానాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్కూల్ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# రోడ్డు విస్తారణంపై ప్రజాభిప్రాయ సేకరణ



అరకులోయ: రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల విస్తరణంలో భాగంగా అరకులోయ మండలం సుంకరమెట్ట మీదుగా వయ్యా జనంగుడ రోడ్డు మార్గం విస్తరణ జైపూర్ జంక్షన్ వరకు నిర్మాణానికై అరకులోయలో ప్రజాభిప్రాయ సేకరణ , అవగాహన సదస్సు బుధవారం స్థానిక మండల డిప్యూటీ తాహశిల్దార్ స్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. బైపాస్ రోడ్డు నిమ్మితమై జరిగే నష్టాని ప్రజలద్వారా వారి అభిప్రాయాలను గుర్తించి రోడ్ల విస్తరణ చేపట్టనున్నట్లు తహిశిల్దారు స్యామ్ ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో రహదారి రహితంగా చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అరకు శాఖ చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలబుడు పంచాయతి, ఇఒ అచ్చితరావు, విఆర్ఒ చంద్రకళ్ళ పంచాయతీల ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీకి హెచ్పీసీఎల్ వితరణ



విశాఖపట్నం: సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారు తమ ఆధ్వర్యంలో నడుస్తున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ ద్వారా ఆర్టీసీకి బుధవారం నాడు స్వచ్ఛతా పరికరాలు అందజేశారు. ద్వారకా నగర్ బస్ కాంప్లెక్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జెక్యూటివ్ డైరెక్టర్ అన్సారి, క్షేత్రీయ అధికారి సుధేష్ కుమార్ పాల్గొని సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ముఖ్యంగా స్త్రీ ప్రయాణీకుల కొరకు శానిటరీ నాప్కిన్ బర్నింగ్ మెషిన్లను, కార్యాలయాలో వాడకానికి మెటల్ డస్ట్ బిన్ లను, సిబ్బంది సౌకర్యార్థం చిరు తువ్వాళ్ళతో కూడిన జ్యూట్ సంచులను స్కిల్ డెవలప్ మెంట్ ఇంచార్జ్ సీ.వీ.నరసింహ దాసు అందజేశారు. తమ ఇన్స్టిట్యూట్లో నడుపుతున్న కోర్సుల వివరాలు తెలియజేసి, ఆర్టీసీ సిబ్బంది పిల్లలు శిక్షణను ఉపయోగించుకుని లబ్ధి పొందాలని ఆయన కోరారు. సుధా బిందు, అప్పల నాయుడు, 200 మంది సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాలల అధ్యాపకులతో ఓటర్ల నమోదుపై సమీక్షా సమావేశం

**ఓటర్లుగా నమోదుకు విద్యాసంస్థలు తగు చర్యలు తీసుకోవాలి: జిల్లా రెవెన్యూ అధికారి**



విశాఖపట్నం: కళాశాలలు, విద్యా సంస్థలలో 18 సంవత్సరాలు నిండినవారందరూ ఓటర్లుగా నమోదు చేయించడానికి ఆయా విద్యాసంస్థల అధికారులు, లెక్చరర్లు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి విజ్ఞప్తిచేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో విఆర్ఒలు, జిల్లాలోని కళాశాలల అధ్యాపకులతో ఓటర్ల నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ 18 - 19 సంవత్సరాల మద్యవయస్సు కలిగిన యువత జిల్లాలో మొత్తం 181033 మంది ఉన్నట్లు జనాభా లెక్కల ప్రకారం తెలియచున్నదని, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2019కి సంబంధించ 14554 మంది మాత్రమే ఓటర్లుగా నమోదు అయ్యారని ఇంకా 166479 మంది ఓటర్లుగా నమోదు కావలసి ఉందని అన్నారు. ఇందుకు గాను ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. ఓటర్లుగా నమోదు ప్రక్రియ వేగవంతం కావడానికి గాను స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాన్ని వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం గావించాలన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఓటర్లజాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 31వ తేదీలోగా తెలియజేయాలన్నారు. నవంబర్ 30 నాటికి అబ్జక్షన్స్, క్లయిములు పరిష్కరించడం జరుగుతుందని, ఎలక్టోరల్ రోల్స్ ఫైనల్ పబ్లికేషన్ 4-1-2019 నాటికి జరుగుతుందన్నారు. ఫారమ్ 19లో దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేది 6-11-2018, ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ 1-1-2019న జరుగుతుందని, అబ్జక్షన్స్, క్లయిమ్స్ 1-1-2019 నుండి 31-1-2019 వరకు స్వీకరించడం జరుగుతుందని, వాటిని 15-2-19నాటికి పరిష్కరిస్తామన్నారు. 20-2-2019 నాటికి ఎలక్టోరల్ రోల్స్ ఫైనల్ పబ్లికేషన్ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్ఒలు, ఇఆర్ఒలు పలు విద్యాసంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

# శ్రీ సత్యసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారతి

చోడవరం: మండలంలో శ్రీ సత్యసాయి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారతి స్వచ్ఛత నుండి దివ్యత్వము వరకు అక్టోబర్ రెండు నుండి ఇరవై తేదీ వరకు సత్యసాయి సేవాసమితి కన్వీనర్ బి.లోవరాజు మరియు మహిళా సమన్వయకర్త ఏ .భవాని ఆధ్వర్యంలో నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన స్వచ్ఛభారతిలో భాగంగా స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మరియు పరిసర పాంతాలల్లో చెత్తచెదారాన్నీ తీసి పరిసర ప్రాంతాలని శుభ్రం చేసారు సేవాసమితి కన్వీనర్ బి .లోవరాజు మాట్లాడుతూ మనం రోగాలబారి నుండి భయటపడి ఆరోగ్యవంతంగా ఉంటామని ప్రతివక్కరు కూడా తమ ప్రదేశాలను శుభ్రం చేసుకోవడంవల్ల యావత్భారత దేశానికీ ప్రజానీకానికి సేవచేసినవాళ్లు అవుతారని చెప్పారు. ఆలయ అర్చకులు వాసు సత్యసాయి సేవాసంఘం మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాలుడు అదృశ్యంపై కేసు నమోదు

పిఠాపురం : పట్టణంలోని స్థానిక బంగారమ్మ రావిచెట్టు ప్రాంతానికి చెందిన సత్తిరెడ్డి గౌరీ శంకర్ (3) అనే బాలుడు అదృశ్యం అయినట్లు తండ్రి సత్తిరెడ్డి ప్రసాద్ పిఠాపురం పట్టణ పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలుడు సోమవారం ఉదయం 6గంటల ప్రాంతంలో ఆడుకుంటూ ఇంటి నుంచి బయటకు వచ్చాడు. కొద్దిసేపటికి తల్లితండ్రులు బాలుడు కనిపించకపోవడంతో ఇంటి నుంచి బయటకి వచ్చి చూడగా బాలుడు కనపడలేదు. దీంతో బంధువుల సహకారంతో చుట్టుప్రక్కల ఎంత వెతికిన బాలుడి ఆచూకీ లభించలేదు. దాంతో తండ్రి పోలీసులకు పిర్యాదు చేశాడు. పట్టణ ఎస్.ఐ శోభన్ కుమార్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జిల్లాస్థాయి యువజనోత్సవాలు

పెద్దాపురం: జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో డివిజన్ మరియు జిల్లా స్థాయి యువనజోత్సవాలను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సెట్రాజ్ ముఖ్య కార్యదర్శి ఎస్.మల్లిబాబు తెలిపారు. డివిజన్ స్థాయి వారిగా నిర్వహించే పోటీలలో భాగంగా పెద్దాపురం డివిజన్‌స్థాయిలో 5వ తేదీన పోటీలు నిర్వహించనున్నట్లు మల్లిబాబు తెలిపారు. ఈ పోటీలు పెద్దాపురం ముప్పన రామారావు వీవర్స్ కమ్యునిటీ హాలు, గౌరికోనేరు పెద్దాపురంలో జంరుగునని తెలిపారు. ఉత్సాహ వంతులైన యువతి, యువకులు, విద్యావంతలు విద్యలేని వారు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్లిబాబు కోరారు. వివరములకు మీ దగ్గరలో గల ఎంపిడిఒ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా తెలిపారు.

# మత్స్యకారులకు అరుదైన చేప



కొత్తపల్లి : కొత్తపల్లి మండలం అమీనాబాద్ గ్రామంలో బుధవారం చేపల్లో అరుదైన చేప వేటకు వెళ్లిన మత్యకారులకు చిక్కింది. బుట్టలో రంపం ఆకారంలో ఉండే ఈ చేపను రంపంసొర అని పిలుస్తారని మత్స్యకారులు తెలి పారు. సుమారు 80 కేజీలు బరువు ఉండే రంపంసొర నీరేళ్లు అనే మత్స్యకారుడు వేటలో పడగా అరుదైన ఈ చాపను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు బారులుతీరారు.

# చోడవరం పంచాయతీలో గ్రామదర్శిని

చోడవరం: చోడవరం పంచాయితీలో గ్రామదర్శిని ఉదయం గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ ప్రత్యేక అధికారి పి .వి .ఎన్ ఆంజనేయులు ఈవో .పి .ఆర్ .డి అధ్యక్షతన పంచాయతీ ప్రణాళికలు తయారుచేయుటలో గ్రామసభ నిర్వహించటం జరిగింది మరియు ఈ.వో. జే చెంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ప్రజాసమస్యల విన్నవించుకోవడంతొ భర్లం కృపావతికి పెన్షనరాలేదంటూ చెప్పడం, మంచినీటికొళాయి వసతిలేక ఇబ్బందిపడుతున్నామని పి.ఎస్. పేటకు చెందినప్రజలు రాత్రిపూట కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయన్తి చెప్పడంతో ఆంజనేయులు సభనుద్దేశించి మాట్లాడుతు సమస్యలను పరిశీలిస్తానని చెప్పారు. ఈ సభకు ఇరవై తొమ్మిది శాఖలు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అంగనవాడి టీచర్స్ ఐ సి.డీ.ఏస్. వెలుగువాళ్ళు హాజరు మిగతా శాఖలవాళ్ళు గైర్ హాజరుకావడంతో మిగతాశాఖలు కచ్చితంగా హాజరుకావాలని కానీ పక్షంలో కలెక్టర్ సస్పెండు చేస్తారని సభనుద్దేశించి మాట్లాడారు

# పశువులకు సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలి



ఆలమూరు : పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి సకాలంలో వైద్యం చేయించాలని ఆలమూరు ఎఎంసి చైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు) అన్నారు. ఆలమూరు మండలం చింతలూరులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మెగా పశు వైద్యశిబిరం ఆయన ప్రారంభించారు. పశు సమర్థక శాఖ ఏడిఏ ఓ రామకృష్ణ ఆధ్వర్యంలో 70 మంది రైతులకు సంబంధించిన 170 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు

. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ దండంగి మమత, పశువైద్యులు సిహెచ్ మౌనిక, ఎంపీటీసీ గుత్తుల విశ్వేశ్వరరావు ,ఏఎంసీ వైస్ చైర్మన్ బి గంగాధర రామ్మోహనరావు కార్యదర్శి ధనుంజయ వర్మ పలువురు పాల్గొన్నారు .

# ఐక్యతతో పోరాటం చేద్దాం:

## కాకినాడలో యాదవ కమ్యూనిటీ హాలు కోసం ప్రత్యేక కృషి



కాకినాడ : యాదవ కుల సౌభాగ్యం...అభివృద్ధి కోసం ఐక్యతతో పోరాటం చెయ్యాల్సిన ఆవస్యకత వచ్చిందని పలువురు యాదవ నాయకులు పేర్కొన్నారు. కాకినాడ వెంకట రత్నపురంలో గాంధీభవన్లో తూర్పు గోదావరిజిల్లా యాదవ సంఘం కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదవ సంఘానికి స్థలం మంజూరు చేసినా ఇంకా తమకు కేటాయించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే విజ్ఞప్తులను చేసిన ప్రభుత్వం పట్టించుకోలేదు అన్న సంగతి గుర్తు చేశారు. ఈ జాప్యాన్ని నిరోధించేందుకు సంఘటితంగా యాదవ్ సంఘ సభ్యులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు తదితర ప్రజా ప్రతినిధులను కలుసుకోవడం ద్వారా స్థలాన్ని సాధించి కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా యాదవ సంక్షేమ అధ్యక్షులు మన్నే నాగేశ్వరరావు, కార్యదర్శి బొబ్బిలి రాజా యాదవ్ ,కోశాధికారి జామి సాయి ప్రసాద్ ,నడగల సుధా, పెండ్యాల ఏసుబాబు, ఉల్లంకల వెంకట్,ప్రధాన ప్రచార కార్యదర్శి నంబూరి రమణ తదితరులు పాల్గొన్నారు. మహిళా సమస్యల పరిష్కార వేదిక సఖి కౌన్సిలర్‌గా ఎంపికైన పల్ల నాగజ్యోతిని, పలువురు లెటర్ ఉద్యోగులను కార్యవర్గం సన్మానించింది వివిధ డివిజన్ లో నుంచి యాదవ సంఘం సభ్యులు కాకినాడ తరపున గదులు సాయిబాబా పేరు పేరున స్వాగతం పలికారు. ప్రత్యేక ఆహ్వానితులుగా న్యాయవాదులు ఎస్ కె రెడ్డి, యనమలరాము, లక్ష్మీ నాయుడు హాజరయ్యారు. రాజా,రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శాఖలు లక్ష్యాలమేరకు పనులను సకాలంలో పూర్తిచేయాలి

## – జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం: జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఉపాధిహామి పథకం కన్వర్జెన్స్‌తో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ డ్వామా, పిఆర్. గృహనిర్మాణం, గిరిజన సంక్షేమం తదితర శాఖల అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖలకు సంబంధించి 2018-19 సంవత్సరానికి గాను లక్ష్యాలు ఎంతవరకు సాధించారో సమీక్షంచారు. మండలాలవారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో వెనుకబడిన మండలాలకు సంబంధించాన అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. సత్వరమే పనులను వేగవంతంగావించాలన్నారు. చెల్లింపులలో ఆలస్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కన్వర్జెన్స్‌తో వివిధ శాఖలు 2018-19 సంవత్సరానికి మొత్తం రూ. 484 కోట్ల రూపాయల విలువగల పనులు పూర్తిచేయవలసి ఉందని ఇప్పటి వరకు 119.72 కోట్ల రూపాయల విలువ గల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఆయాశాఖల అధికారులు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



ఈ సమావేశంలో పిడి డ్వామా దయానిధి, ఎస్ఇపిఆర్, పిడి గృహనిర్మాణం, ట్రైనీకలెక్టర్ దినేష్‌కుమార్ మరియు వివిధ శాఖల అధికారులు ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్దతో విధులు నిర్వర్తించండి

**– పరిశుభ్రనగరంగా తీర్చిదిద్దడంలో ప్రజలు సహకరించాలి, – వీధులు, కాలువలు మరింత పరిశుభ్రంగా నిర్వహించాలి, – కాలువలలో చెత్త, చెదారం వేయరాదు, – ఇల్లు, వీధులు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే ఎలా, – పారిశుధ్యాన్ని మెరుగు పరచండి, – ఇంటింటి నుండి చెత్త సేకరణ రెగ్యులేట్ చేయండి – కమిషనర్ హరినారాయణన్**

విశాఖపట్నం : ప్రజారోగ్య సిబ్బంది పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వర్తించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. రెండవజోన్ 10వ వార్డు అచ్చివారివీధి, ఇసుకతోట, మద్దిలపాలెం, ఎన్.సి.సి రోడ్, కె.ఆర్.యం కాలనీలలో పర్యటించి పలుసూచనలు చేశారు. ప్రజలు కాలువలలో చెత్త, చెదారాలు వేయకుండా పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్ మార్జిన్స్, రోడ్స్ పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఇంటిని, వీధులను, పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుకోరాదని హితవు పలికారు. పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణను రెగ్యులేట్ చేయాలని కోరారు. కాలువల నిండా బీరుసీసాలు, మందుబాటిల్స్, ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, కొబ్బరిబోండాలు, ఖాళీ డ్రింక్ సీసాలు తదితరాలు వేస్తే మురుగు ఎలా ప్రవహిస్తుందని ప్రశ్నించారు. డోర్-టు-డోర్ చెత్త సేకరణ రెగ్యులేట్ చేయాలని, కాలువలలో చెత్తాచెదారం వేయకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. అదేవిధంగా డోర్-టు-డోర్ నుండి చెత్త సేకరించే ఏజెన్సీ ప్రతినిధిని సక్రమంగా లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికులు పారిశుధ్యం, కాలువల అపరిశుభ్రతపై ఫిర్యాదులు చేయగా తక్షణం వాటిని పరిస్కరించనున్నట్లు పేర్కొన్నారు. కాలువలను, టాయిలెట్లను యుజిడికి



అనుసంధానించడం ద్వారా పరిశుభ్రతకు దోహదపడాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, ఇ.ఇ వెంకటి, యస్.ఐ శ్రీనివాస్, డోర్-టు-డోర్ చెత్త సేకరణ కాంట్రాక్టర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక శెలవు


ఫైల్ ఫోటో --

**మొదటి పేజీ తరువాయి**

వీరమాచినేని శివ ప్రసాద్, వి.బి.ఆర్ చౌదరి (చిన్న) ఉన్నారు. కాగా అదే కారులో ప్రయాణించిన కడియాల వెంకటరత్నం తీవ్ర గాయాలపాలయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ విషయం తెలిసిన తానా మాజీ అధ్యక్షుడు డాక్టర్. ప్రసాద్ తోటకూర తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రసాద్ తోటకూర అధికారులతో చర్చించి వారి మృత దేహాలను భారతదేశం పంపే ఏర్పాట్లు చూస్తున్నారు. అలస్కా స్టేట్ మెడికల్ ఎగ్జామినేషన్ సెంటర్‌లో నలుగురి మృతదేహాలను భద్రపరిచారు. ఒక మృతదేహానికి ఆటాప్సీ పూర్తి అయిందని మిగతా మూడు మృతదేహాలకు మంగళవారం (అమెరికా కాలమానం ప్రకారం) ఉదయం ఆటాప్సీ జరుగుతుందని తెలియజేశారు. తానా అధ్యక్షుడు సతీష్ వేమన, కార్యదర్శి అంజయ్య చౌదరి లావు, కోశాధికారి రవి పొట్లూరి, మాజీ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర, తానా టీం స్క్వేర్ బృందం అధికారి వాస్మన్‌తోను డిటెక్టివ్ జారెడ్ ఫిషర్‌తో ప్రమాద వివరాలు తెలిసిన దగ్గర నుంచి అందుబాటులో ఉండి కావాల్సిన సమాచారం అందిస్తున్నారు.

తానా అధ్యక్షుడు సతీష్ వేమన కోశాధికారి రవి పొట్లూరి హుటాహుటిన యాంకరేజ్‌కి బయల్దేరి వెళ్లారు. అలస్కా తానా టీం స్క్వేర్ మెంబెర్ వినోద్ బండ్ల అలస్కా రీజినల్ హాస్పిటల్ లో తీవ్ర గాయాలతో అలస్కా ఆసుపత్రిలో కోలుకుంటున్న కడియాల వెంకటరత్నం (గాంధీ) ను పరామర్శించారు. తానా బృందం ఐడెంటిఫికేషన్ కోసం పోలీస్ అధికారులకి పూర్తి వివరాలు అందించారు. మంగళవారం ఉదయమే పోలీస్ అధికారాలు మూర్తి బృందం బస చేసిన హోటల్‌కి వెళ్ళి పాస్ పోర్ట్స్ సేకరిస్తారని తెలిసింది. ఐడెంటిఫికేషన్ పూర్తి అయ్యాక మిగతా అన్ని వివరాలు తెలియజేస్తామని పోలీస్ అధికారి వాస్మన్ తానా బృందానికి తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లాలోని ఓ కుగ్రామంలో జన్మించిన ఎం.వి.వి.ఎస్ మూర్తి... అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకున్నారు. గోల్డ్‌స్పాట్ మూర్తి అని ఆయనకు పేరు. జాతిపిత మహాత్మాగాంధీకి వీరాభిమాని. అందుకే ఆయన పేరు మీద గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌ను స్థాపించారు. రాష్ట్రంలోని అత్యుత్తమ కాలేజీల్లో అదొకటి. తూర్పుగోదావరి, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో పలు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలను కూడా ప్రారంభించారు. సినీనటుడు నందమూరి బాలకృష్ణ చిన్న కూతురు తేజశ్వినిని.. ఎం.వి.వి.ఎస్ మూర్తి మనవడు అయిన భరత్‌కు ఇచ్చి పెళ్లి చేశారు.

**సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న తానా సభ్యులు**

అమెరికాలోని అలస్కా రాష్ట్రంలో రోడ్డుప్రమాదానికి గురైన గీతం మూర్తి బృందం కేసును వాస్మన్, బ్రియాన్ హేలి అనే పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారని తానా అధ్యక్షుడు సతీశ్ వేమన తెలిపారు. ప్రస్తుతానికి నలుగురి మృతదేహాలు అలస్కా స్టేట్ మెడికల్ ఎగ్జామినేషన్ సెంటర్‌లో ఉన్నాయని.. ఒక మృతదేహానికి శవపరీక్ష పూర్తయిందని వెల్లడించారు. మిగిలిన మూడు మృతదేహాలకు గురువారం ఉదయం శవపరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వెంకట్ కడియాలకు వెన్నెముకకు శస్త్రచికిత్స జరిగిందని... ఆయన అలస్కాలోని రీజనల్ ఆస్పత్రిలో చికిత్స జరిగిన అనంతరం కోలుకుంటున్నారని తెలిపారు.


ప్రమాద సమాచారం తెలిసినప్పటి నుంచి తానా అధ్యక్షుడు సతీశ్ వేమన, కార్యదర్శి అంజయ్యరావు, కోశాధికారి రవి పొట్లూరి, మాజీ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర, తానా టీం స్క్వేర్ బృందం... దర్యాప్తు అధికారి వాస్మన్, డిటెక్టివ్ జారెడ్ ఫిషర్‌తో అందుబాటులో ఉండి వారికి కావాల్సిన వివరాలు అందిస్తున్నారు. పోలీసు అధికారులు గురువారం మూర్తి బస చేసిన హోటల్‌కు వెళ్లి పాస్‌పోర్టు సేకరిస్తారని తెలిపారు. ఐడెంటిఫికేషన్ పూర్తయ్యాక మిగతా అన్ని వివరాలు తెలియజేస్తామని పోలీసు అధికారి వాస్మన్ తానా బృందానికి తెలిపారు.


ఫైల్ ఫోటో --


ఫైల్ ఫోటో --


ఫైల్ ఫోటో --


ఫైల్ ఫోటో --


ఫైల్ ఫోటో --


ఫైల్ ఫోటో --


ఫైల్ ఫోటో --

## ఒకప్పుడు గోల్డ్‌స్పాట్ మూర్తి.. ఇప్పుడు గీతం మూర్తి




విశాఖ సిటీ: గీతం యూనివర్శిటీ వ్యవస్థాపకులు ఎంవీవీఎస్ మూర్తి మృతి తెలుగు ప్రజల్లో విషాదం నింపింది. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలను ప్రజలు స్మరించుకుంటున్నారు. ఎంవీవీఎస్ అసలు పేరు మతుకుమిల్లి వీర వెంకట సత్యనారాయణమూర్తి. గతంలో తెలుగు ప్రజలకు సుపరిచితమైన గోల్డ్‌స్పాట్ కూల్‌డ్రింక్ సంస్థను స్థాపించింది ఆయనే. ఆ కూల్‌డ్రింక్ ఫేమస్ కావడంతో ఆయన గోల్డ్‌స్పాట్ మూర్తిగా ప్రసిద్ధిచెందారు.

గాంధీజీ ఆశయాలు అంటే ఎంవీవీఎస్ మూర్తికి ఆదర్శం, అభిమానం. అందుకే గాంధీజీ పేరిట గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్(GITAM) ఇంజనీరింగ్ కాలేజీని ప్రారంభించారు. ఆ సంస్థను ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తూ డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి తీసుకువెళ్ళారు. మూర్తి స్వగ్రామం తూర్పు గోదావరి జిల్లా అయినవిల్లి మండలం మూలపాలం. వ్యాపార రీత్యా విశాఖకు నాలుగున్నర దశాబ్దాల క్రితం వెళ్ళారు. విశాఖ జిల్లా తెలుగుదేశం నాయకత్వాన్ని చాలా కాలం ఆయనే నడిపించారు.

ఎన్టీఆర్‌కు, ఆ తర్వాత చంద్రబాబుకు సన్నిహితంగా మెలిగారు. రాష్ట్రంలో అనేక మంది రాజకీయ ప్రముఖులతో ఆయనకు స్నేహబంధాలున్నాయి. మూర్తి ఆకస్మిక మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి చెందారు.

# టీడీపీకి మూర్తి పెద్దదిక్కు

## ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: ఎంవీవీఎస్ మూర్తి తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీకి అండగా ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన తెదేపా సమన్వయ సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మూర్తి దుర్మరణం చెందడం చాలా బాధాకరమన్నారు. రహదారి భద్రత ఉండే అమెరికాలోనూ ఇలాంటి ఘటన జరగడం తనను కలచివేసిందన్నారు.

ఎంపీగా, ఎమ్మెల్సీగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యావేత్తగా, విద్యాదాతగా ఆయన ప్రజల్లో చెరగని ముద్ర వేశారన్నారు. గీతం సంస్థను స్థాపించి వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. విద్య, రాజకీయ రంగాలకు మూర్తి లేని లోటు ఎవరూ తీర్చలేరని చంద్రబాబు అన్నారు. ఆయన మృతి తెదేపా, విశాఖ ప్రజలకు తీరని లోటన్నారు. తెదేపా ముఖ్య నేతలందరూ రోడ్డు ప్రమాదాల్లోనే మృతిచెందడం తనను కలిచివేస్తోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీ అనేక సంక్షోభాలకు గురైన సమయంలో ఆయన అండగా నిలిచారన్నారు. విశాఖలో పార్టీ కార్యాలయాన్ని అద్భుతంగా నిర్మించారని కొనియాడారు. ఇటీవలి కాలంలో తెదేపా.. హరికృష్ణ, కిడారి సర్వేశ్వరరావు, మూర్తి వంటి కీలక నేతలను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంవీవీఎస్ మూర్తి చిత్రపటానికి చంద్రబాబు సహా మంత్రులు, తెదేపా ముఖ్యనేతలు నివాళులర్పించారు.



# మూర్తి మృతి పట్ల ఏపీ మంత్రుల దిగ్భ్రాంతి



అమరావతి: ఎమ్మెల్సీ, గీతం వర్శిటీ అధినేత ఎంవీవీఎస్ మూర్తి మృతి పట్ల ఏపీ మంత్రులు చిన్నరాజప్ప, ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తి చేశారు. మూర్తి టీడీపీ, ప్రజలకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. మంత్రి చిన్నరాజప్ప మాట్లాడుతూ మూర్తి మొదటి నుంచి టీడీపీ పార్టీకి అండగా ఉంటూ.. బాగా పనిచేశారని, అలాంటి వ్యక్తి లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఒక మంచి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి, తమకు నష్టమని ఆయన అన్నారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... ఎంవీవీఎస్ మూర్తి మంచి వ్యక్తి,విద్యా దాత, రాజకీయాల్లో మంచి నాయకుడుగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఏదైన అంశంపై పూర్తిగా అవగాహన చేసుకున్న తర్వాత శాసనమండలిలో చర్చకు వచ్చేవారని ఆయన అన్నారు.



# చిరస్మరణీయుడు ఎంవివిఎస్ మూర్తి

## నేలకొరిగిన విశాఖ తెదేపా దిక్సూచి .. కన్నీటి సంద్రంలో పార్టీ శ్రేణులు

## హృదయవిదారకంగా మారిన పార్టీ కార్యాలయం .. మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, తెదేపా శ్రేణులు



విశాఖపట్నం: : టిడిపి సీనియర్ నేత, ఎమ్మెల్సీ ఎం.వి.వి.ఎస్.మూర్తి మరణంపట్ల అశోక్ గజపతిరాజు ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన వ్యక్తి మూర్తి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు ఎం.వి.వి.ఎస్.మూర్తి సేవలు చిరస్మరణీయమన్నారు. విశాఖపట్నం పార్లమెంటు సభ్యునిగా భోగాపురం, ఎస్.కోట నియోజకవర్గాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి మూర్తి అన్నారు. విద్యావ్యవస్థలోమార్పులు తీసుకురావాలని ఆయన నిరంతరం ప్రయత్నించారన్నారు. 80 ఏళ్ల వయస్సులో కూడా చురుగ్గా ఉంటూ ప్రజల గురించి ఆలోచిస్తూ వారి సంక్షేమానికి పాటుపడే వ్యక్తి మరణించడం తీరని లోటన్నారు. ఇటీవల జరిగిన మండల సమావేశాల్లో కూడా ప్రజల సమస్యలను లేవనెత్తి, వాటి పరిష్కారానికి కృషి చేసారన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహంతి చిన్నంనాయుడు, ఐవిపి రాజు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, శాసనమండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్, గుమ్మడి సంధ్యారాణి, శాసనసభ్యులు పతివాడ నారాయణస్వామినాయుడు, కిమిడి మృణాళిని, కోళ్ల లలితకుమారి, మీసాల గీత, కొండపల్లి అప్పలనాయుడు, బొబ్బిలి చిరంజీవులు, రాష్ట్ర పార్టీకార్యదర్శి కరణం శివరామకృష్ణ, రాష్ట్ర గ్రంధాలయ కమిటీ సభ్యులు గొట్టాపు వెంకటనాయుడు, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, పార్టీనాయకులు గణపతినీడి శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధ్, పట్టణ పార్టీ అధ్యక్షులు డా.వి.ఎస్.ప్రసాద్, కౌన్సిలర్లు ముద్దాడ చంద్రశేఖర్, మైలిపల్లి పైడిరాజు, తోలాపి మోహనరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రపార్టీ సమావేశంలో భాగంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఎం.వి.వి.ఎస్.మూర్తి మృతికి నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి సమావేశాన్ని ముగించడం జరిగింది.

వుడా మాజీ చైర్మన్, మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ, వాణిజ్యవేత్త, గీతం విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి బుధవారం పరమపదించారు. అమెరికాలో కాలిఫోర్నియా నుంచి అలస్కా వైపుగా వైల్డ్ లైఫ్ సఫారిని చూసేందుకు వెళుతున్న ఆయన వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. తానా ప్రతినిధులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మూర్తి మరణ వార్త తెలుసుకున్న విశాఖపట్నం ఎన్‌టిఆర్ భవనంలో సంతాప సభ నిర్వహించారు. మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, పార్టీ అర్బన్ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణబాబు, రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, పల్లా శ్రీనివాసరావు, వంగలపూడి అనిత, పీలా గోవింద సత్యనారాయణ, పార్టీ అర్బన్, రూరల్ కార్యదర్శులు చోడె వెంకట పట్టాభిరామ్, బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నంరెడ్డి వాణి, ఎస్సీసెల్ అధ్యక్షుడు పుచ్చా విజయ్ కుమార్ తదితరులు పాల్గొని డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్, ఈపీడీసీఎల్ బోర్డు డైరెక్టర్ శోభా హైమావతి, రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

**మూర్తి స్ఫూర్తి ప్రదాతః మంత్రి గంటా**

రాజకీయాల్లో రాణిస్తున్న అనేక మందికి డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి స్ఫూర్తి ప్రదాత అని రాష్ట్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న మూర్తిగారు లేని లోటు తీర్చలేనిదని అన్నారు. అందరికీ మంచి జరగాలనే ఉద్దేశ్యంతో అనేక సంఘ సంస్కరణలు చేపట్టిన మహామనీషి అని మంత్రి గంటా శ్రద్ధాంజలి ఘటించారు.

**మానవతా మూర్తి : ఎంపీ అవంతి**

గీతం విశ్వవిద్యాలయాన్ని స్థాపించి దానిద్వారా ఎంతోమంది ఉన్నత విద్యావంతులను తయారుచేసిన మానవతామూర్తి, ఎంపీ ఎంవివిఎస్ మూర్తి అని అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అవంతి కొనియాడారు.

**ఇది తీరని వెలితిః ప్రభుత్వ విప్ గణబాబు**

పార్టీ సీనియర్ నాయకునిగా మానవత్వంతో నిండిన మహామనీషి, అనుభవాల పరిజ్ఞానంతో నడిపించిన నగర తెలుగుదేశం పార్టీకి కీలకమైన డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి అమెరికాలో కారు ప్రమాదానికి గురై దుర్మణం చెందడం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు విచారం వ్యక్తం చేశారు.

**లెగసీ లేని లోటు తీర్చలేనిదిః ఎమ్మెల్యే వాసుపల్లి**

అనేక రంగాల్లో బహుముఖ ప్రజ్ఞాశాలి లెగసీ డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి ఇక లేరనే వార్త విని జీర్ణించుకోలేకపోతున్నామని, ఇదిచాలా బాధాకరమైన విషయమని కన్నీటి పర్యంతమయ్యారు. ఎందరికో రాజకీయ ఉన్నతి కలిగించే ఆయన దుర్మరణం ఎందరికో బాధకలిగిస్తోందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు.

**పార్టీకి తీరని లోటుః ఎమ్మెల్యే పంచకర్ల**

ఎంవీవీఎస్ మూర్తి అకాల మరణం పార్టీకి తీరని లోటని తెదేపా రూరల్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు విచారం వ్యక్తం చేశారు. టీడీపీ సీనియర్ నాయకునిగా, వుడా చైర్మన్‌గా, వాణిజ్యవేత్తగా, విద్యా ప్రదాతగా మూర్తి సేవలు మరువలేనివని చెప్పారు.

**విలువలతో కూడిన రాజకీయ వేత్తః ఎమ్మెల్యే బండారు**

ఎందరికో రాజకీయ జీవితం ప్రసాదించిన డాక్టర్ మూర్తి మహోన్నతుడని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తన సంతాపం ప్రకటించారు. రాజకీయంలో కూడా విలువలతో కూడిన రాజకీయాన్ని నడిపిన మహోన్నత వ్యక్తిగా భావించారు.

**మూర్తిగారు లేని లోటు తీర్చలేనిదిః ఎమ్మెల్యే వెలగపూడి**

గీతం విశ్వవిద్యాలయం అధినేతగా, వాణిజ్యవేత్తగా పార్టీ తరపున చేపట్టిన ప్రతీ పదవికీ వన్నెతెచ్చే విధంగా ప్రవర్తించిన డా. మూర్తి దుర్మరణం తనను ఎంతగానో కలిచివేసిందని విచారం వ్యక్తం చేశారు. ప్రజాభిమానం పొందిన వ్యక్తిగా ఆయనకు సమాజంలో మంచి పేరుందని పేర్కొన్నారు.

**మంచి వ్యక్తి లేని లోటు తీర్చలేనిదిః ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడుగా, పార్టీని అమితంగా ప్రేమించే వ్యక్తిగా మూర్తికి మంచి పేరుందని పార్టీకి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అమెరికాలో అకామరణం చెందిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నారు.

**పార్టీ సేవ అంటే అతనికి ప్రాణం : ఎమ్మెల్యే వంగలపూడి అనిత**

తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి మక్కువతో అమితమైన ప్రేమతో పార్టీకి తుది వరకు సేవ చేసిన త్యాగమూర్తి ఎంవీవీఎస్ మూర్తిఅని ఎమ్మెల్యే వంగలపూడి అనిత పేర్కొన్నారు. రాజకీయ దురంధరుడు మూర్తి మరణం ఎందరికో తీరని లోటని ఆమె అన్నారు.

**తెదేపా అంటే మూర్తిగారే..: ఎమ్మెల్యే పీలా గోవింద్**

తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుండి పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవ చేసిన వ్యక్తిగా, మంచి గుర్తింపు ఉన్న వ్యక్తిగా పేరుందని, అటువంటి మహోన్నత వ్యక్తి మృతిచెందడం పార్టీకే కాక విశాఖ వాసులకు కూడా తీరని లోటని ఆయన విచారం వ్యక్తం చేశారు.

డాక్టర్ మూర్తికి నివాళులర్పించిన వారిలో మాజీ కార్పొరేటర్లు పైల ముత్యాల నాయుడు, పిల్లి వరలక్ష్మి, పెంటకోట వీరలక్ష్మి, లేళ్ల కోటేశ్వరరావు, కళ్లేపల్లి సీతారామరాజు, మణ్యాల సోంబాబు, పాసర్ల ప్రసాద్, దువ్వాడ రామారావు, కొల్లి ధనలక్ష్మి, బుచ్చా రామిరెడ్డి, నున్న నాగేంద్ర, దొడ్డి బాపూ ఆనంద్, రామానంద్ గొలగాని వీరరావు (బుజ్జి) తదితరులు ఉన్నారు.

## మూర్తి మృతిపట్ల బిజెపి సంతాప సభ



స్థానికంగా నిర్వహించిన బిజెపి సమావేశంలో ఎమ్మెల్సీ మృతికి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఎం వి వి ఎస్ మూర్తి చేసిన ప్రజాసేవను గుర్తు చేసుకున్నారు. అలాగే కౌన్సిల లో వివిధ అంశాలుపై ఆయన చేపట్టిన చర్చలు, ప్రశ్నలు గుర్తు చేసుకున్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం సభలో స్పందించే అయన లేని లోటు పూడ్చలేనిదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నగరాధ్యక్షుడు ఎం నాగేంద్ర విద్యాభివృద్ధికి మూర్తి చేసిన సేవను గుర్తుచేసుకున్నారు. మూర్తి మరణానికి నగర నాయకులందరూ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు పి వి చలపతి రావు, ఎమ్మెల్సీ పి వి ఎన్ మాధవ్, ప్రభారీ కర్రీ చిట్టి బాబు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరావు, సుబ్బిరామి రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నాయుడు , నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్ , వీ రవీంద్ర రెడ్డి , ఏ కేశవకాంత్ ,నగర పదాధికారులు మరియు ఇతర భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతం విద్యా సంస్థల అధినేత, యం.వి.వి.యస్ మూర్తి మరణ వార్త తనకు దిగ్భ్రాంతిని కలిగించిందని ఎంపీ కె. హరిబాబు సానుభూతి వ్యక్తంచేశారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి మృతి పట్ల

# గీతంలో విషాద ఛాయలు





విశాఖ సిటీ: గీతం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి అమెరికాలోని ఘోర రహదారి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాయి. అక్టోబర్ 6వ తేదీన అమెరికాలో జరగనున్న గీతం పూర్వవిద్యార్థుల సమావేశంలో పాల్గొనడానికి వెళ్ళిన డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి తన సహచర మిత్రులతో కలిసి ప్రయాణిస్తూ రహదారి ప్రమాదంలో మరణించినట్లు తెలియగానే తీవ్ర ఆవేదనకు గురయ్యాయి. విశ్వవిద్యాలయానికి మార్గదర్శిగా ప్రతి విషయంలో ప్రణాళికాయుతంగా వ్యవహరించే డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి మరణ వార్తను ధృవీకరించుకున్న విశ్వవిద్యాలయ వర్గాలు బుధవారం విశాఖ, హైదరాబాద్, బెంగళూరులలోని ప్రాంగణాలలో తరగతులను రద్దు చేశాయి.అక్టోబర్ 10 వరకు సంతాప దినాలుగా పాటించనున్నారు.

**ఆప్త మిత్రుడిని కోల్పోయాను: గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు**

వయస్సులో నాకన్న చిన్నవాడు అయనప్పటికి డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి సునిశిత పరిశీలనా దృష్టి, క్రమశిక్షణ, ఉన్నత ఆలోచనలు ఆయనకు తనను దగ్గర చేశాయని గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ రావు తెలిపారు.తన ఆప్త మిత్రుడిని కోల్పోయానని డాక్టర్ రామకృష్ణరావు విలపించారు.

ఎమ్.వి.వి.ఎస్.మూర్తి లేని గీతంను ఊహించుకోవడం కష్టంగా ఉందన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళుతూ గీతంను ప్రపంచస్థాయిలో ఉన్నతంగా నిలుపుతామని పేర్కొన్నారు.

అనుక్షణం విశ్వవిద్యాలయం ఉన్నతి గురించే ఆలోచన గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు మాట్లాడుతూ గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి అనుక్షణం విశ్వవిద్యాలయం ఉన్నతి గూర్చి ఆలోచించే వారని, విశ్వవిద్యాలయంలోని వివిధ శాస్త్ర,సాంకేతిక విభాగాలకు ప్రముఖుల పేర్లు పెట్టడం నుంచి ఆయన శ్రద్ధకనిపి స్తుందన్నారు. గాంధీతో పాటు పండిట్ మదన్‌మోహన మాలవ్యా, రవీంద్ర నాధ్ ఠాగూర్, మదర్‌థెరిస్సా, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, శివాజీ, సర్ ఆర్థర్ కాటన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, బి,ఆర్ అంబేద్కర్ ల విగ్రహాలను గీతంలో చూడవచ్చు నన్నారు. గీతం అద్యక్షునిగా డాక్టర్ మూర్తి విశ్వవిద్యాలయం నుంచి నోబుల్ బహుమతి గ్రహీతలను దేశానికి అందించాలని ఆకాంక్షించే వారని పేర్కొన్నారు.

**గీతం ప్రగతిలో డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి కృషి: వైస్ ఛాన్సలర్**

గీతం అద్యక్షులు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి కృషి నిరుపమానం ఎంతో దూరదృష్టి, ఉన్నత విద్యారంగం పట్ల అవగాహన ఉన్న డాక్టర్ మూర్తి విశాఖ,హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను తీర్చి దిద్దడంలో విశేషంగా కృషి చేశారు. ఆయన ఆలోచనలు, ఆచితూచి తీసుకునే నిర్ణయం, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలన్న ఆశయం మాకు గొప్ప ప్రేరణ, ఆయన లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నాం.

**పారిశ్రామిక వేత్తగా, విద్యావేత్తగా మారిన గాంధేయవాది:**

**గీతం ప్రో వైస్ ఛాన్సలర్ :**

వ్యవసాయదారుల కుటుంబం నుంచి వచ్చి విశాఖ పట్టణం తొలి తరం పారిశ్రామిక వేత్తగా రాణించిన డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి ఉన్నత విద్యారంగంలో గీతంను దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలిపారు. గీతంలో అన్ని వృత్తి విద్యల బోధించాలని ఆకాంక్షించేవిరు.

గాంధీ మార్గం నేటి తరానికి అందాలన్న ఆలోచనతోనే గీతంలో స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ను నెలకొల్పారు. గాంధీ జయింతి రోజున ఈ ప్రమాదం జరగడం మరింత విషాదం.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com